చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**నాడు మూసివేత..**
**నేడు పూర్వవైభవం**


- వీఆర్ హైస్కూల్ పునఃప్రారంభం
- అడ్మిషన్లు ముగిసినట్లు బోర్డు
- 30వ తేదీ నుంచి తరగతులు
- మోడల్ ఎడ్యుకేషన్‌కు నిదర్శనం
- మంత్రి లోకేష్ అభినందనలు

2

# ఆరోగ్యాంధ్రకు ప్రేరణ

- యోగా ప్రజలను ఏకం చేసింది
- గిన్నిస్ రికార్డ్‌పై ప్రధాని మోదీ

విశాఖ వేదికగా జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. 3,00,105 మంది పాల్గొని సరికొత్త రికార్డ్ సృష్టించిందంటూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ చేసిన పోస్ట్‌పై ప్రధాని మోదీతో పాటు ముఖ్యమంత్రి చం ద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. దీనిపై ప్రధాన మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. యోగా ప్రజలను మరోసారి ఏకం చేసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవా లనే ఉద్యమాన్ని బలోపేతం చేసినందుకు ఏపీ ప్రజలను అభినం దించారు. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం.. చాలా మందిని ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రేరేపిస్తుందని అన్నారు.






## ప్రతిఒక్కరి విజయమిది

- యోగాంధ్ర రికార్డ్ చిరస్మరణీయం
- సీఎం చంద్రబాబు ప్రశంసలు

ఒక లక్ష్యం కోసం ఐక్యంగా ఉన్నప్పుడు మనం ఏం సాధించ గలమో తెలిపేందుకు గిన్నిస్ రికార్డు ఒక నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ యోగా డే నిర్వహణ ద్వారా ఏపీ సాధించిన ప్రపంచ రికార్డు.. రాష్ట్రంలోని ప్రతిఒక్కరి విజయమన్నారు. ఈ అద్భుత ఘనతను సాధ్యం చేసిన ప్రతిఒక్కరి కీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఉత్సాహం, అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. యోగాంధ్ర ప్రపంచ రికార్డులో భాగస్వాములైన అందరినీ సీఎం అభినందించారు. మీరందరూ చూపించిన అంకితభావం అందరిలో స్ఫూర్తిని నింపింది. ఒక మంచి పనికోసం అందరం కలిసి పనిచేస్తే ఇటువంటి ఫలితాలు సాధించవచ్చని నిరూపించామంటూ పోస్ట్ చేశారు.





## యోగాంధ్రతో సరికొత్త చరిత్ర

- పాల్గొన్న ప్రతిఒక్కరికీ అభినందనలు
- మంత్రి నారా లోకేష్ ట్వీట్

యోగాంధ్ర ప్రపంచ రికార్డులను బ్రేక్ చేసి సరికొత్త చరిత్ర సృష్టించిందంటూ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. బ్రాండ్ విశాఖ వేదికగా ఈ ఘనతను సాధించాం. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రభుత్వ అధికారులు, పాల్గొన్న ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. విశాఖ యోగాకు గిన్నిస్ బుక్‌లో స్థానం దక్కడం గర్వకారణం. 3,00,105 మందితో విశాఖలో యోగా నిర్వహించాం. ఏపీ ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్రను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో పేర్కొందంటూ ఆ సంస్థ ట్వీట్‌ను లోకేష్ రీ ట్వీట్ చేశారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

- ఏడాది పాలనపై నేడు సమీక్ష
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- సచివాలయంలో ఏర్పాట్లు పూర్తి
- ప్రాంగణంలో రౌండ్ టేబుళ్లు
- పాల్గొననున్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు
- తొలిసారి భిన్నంగా కార్యక్రమం

2



పూర్తయిన వేదిక ఏర్పాట్లు

# జగన్ రెడ్డి కారే!

- సింగయ్య మృతి కేసులో జగన్‌రెడ్డిపై కేసు నమోదు
- డ్రైవర్ రమణారెడ్డి, పీఏతో పాటు
- వైవీ, పేర్ని నాని, రజినీలపైనా కేసులు
- పర్యటనలో నిబంధనలు అతిక్రమించారు
- చట్టపరంగా చర్యలు తీసుకుంటాం
- గుంటూరు ఎస్పీ సతీష్‌కుమార్ వెల్లడి



2

# ఏడాది పాలనపై సమీక్ష

## - నేడు సుపరిపాలనలో తొలి అడుగుపై సమావేశం

- పాల్గొననున్న మంత్రులు, కలెక్టర్లు, హెచ్‌వోడీలు
- సెక్రటరీలు, ఎస్పీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు
- రెండో ఏడాది లక్ష్యాలపై భవిష్యత్ కార్యాచరణ
- స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలపైనా చర్చించే అవకాశం
- తొలిసారి భిన్నంగా కార్యక్రమం



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడు గు పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సమావేశం నిర్వహించనుంది. సోమవారం సాయంత్రం 4 గంటలకు రాజధాని అమరావతిలో ఈ కార్యక్రమం జరగనుంది. వెలగపూడి సచివాలయం వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఈ సమావేశం జరగ నుంది. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన జూన్ 12వ తేదీనే ఈ కార్యక్రమం నిర్వహించాలని భావించినా.. అహ్మదాబాద్ సమీపంలో జరిగిన ఘోర విమాన ప్రమాదం దృష్ట్యా వాయిదా వేశారు. ఈ సమీక్షలో ఏడాదిలో చేపట్టిన పాల నా సంస్కరణలు, తీసుకొచ్చిన మార్పులు, సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిపై చర్చ జరిగే అవకాశం ఉంది. వచ్చే నాలుగేళ్లలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటంతో పాటు అభివృద్ధి లక్ష్యాలను ఎలా సాధించాలన్న అంశంపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నారు. అమరావతిలో జరిగే ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, హెచోవోడీలు, సెక్రటరీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు హాజరవుతారు.

### స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలపైనా దృష్టి

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుని రెండో ఏడాదిలోకి అడుగుపెట్టింది. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక, పాల నా విధ్వంసాలను సరిచేస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం దిశగా నడిపిస్తోంది. స్వల్పకాలిక అభివృద్ధి లక్ష్యాలతో పాటు వికసిత ఆంధ్రప్రదేశ్ సాధన కోసం స్వర్ణాంధ్ర 2047 విజన్ లాంటి దీర్ఘ కాలిక ప్రణాళికలను కూడా కూటమి ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి పరిశ్రమలు-పెట్టుబడులను తీసుకురావ టం, 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పన తదితర అంశాల్లో వేగంగా అడుగులు వేస్తోంది. ఏడాదిలో చేసిన సుపరి పాలనను సమీక్షించుకునేందుకు, రాష్ట్ర భవిష్యత్ కోసం చేసిన ప్రణాళికలను వివరించేలా 'సుపరిపాలనలో తొలిఅడుగు' అనే పేరిట ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. ఇదే సమయంలో ఈ ఏడాది ఏం చేయాలి...ఎలాంటి లక్ష్యాలను సాధించాలి అనే అంశాలను కూడా ఈ సమావేశంలో చర్చించ నున్నారు. గత ఏడాది పురోగతి నివేదికలు వివరిస్తూ..ఈ ఏడాది చేపట్టే కార్యక్రమాలను ఈ సమావేశంలో చర్చించను న్నారు. 26 జిల్లాల నుంచి వచ్చే అధికారులతో సమావేశం ముగిసిన తరువాత అందరితో కలిసి సీఎం, మంత్రులు అక్కడే డిన్నర్ చేయనున్నారు.

## జగన్‌రెడ్డి మూత..
# నేడు పూర్వవైభవం

**వీఆర్ హైస్కూల్ పున:ప్రారంభం**
**అడ్మిషన్లు ముగిసినట్లు బోర్డు**
**30వ తేదీ నుంచి తరగతులు**
**మోడల్ ఎడ్యుకేషన్‌కు నిదర్శనం**
**మంత్రి లోకేష్ అభినందనలు**




అమరావతి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో మూతపడిన రెండున్నర శతాబ్దాల చరిత్ర కలిగిన నెల్లూరు వీఆర్ హైస్కూల్ ఎట్టకేలకు తెరుచుకోనుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక లోకేష్ చేపట్టిన విద్యాసంస్కరణలతో పాఠశాలలకు మహర్దశ పట్టింది. ఈ నేపథ్యంలోనే మంత్రి పొంగూరి నారాయణ పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ హైస్కూల్ అభివృద్ధికి కృషి చేసిన నారాయణను అభినందించారు. పట్టుదలతో పూర్తిస్థాయి డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, అత్యాధునిక హంగులతో చదువుకున్న స్కూలును అభివృద్ధి చేశా రు. గత ప్రభుత్వం నిర్వహించలేక మూసేసిన ఈ స్కూలులో ప్రస్తు తం అడ్మిషన్స్ కూడా ముగిశాయి అని వీఆర్ హైస్కూల్ బోర్డు పెట్టడం మార్పునకు నిదర్శనం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం ఏడాది కాలంగా చేస్తున్న కృషికి నారాయణ మాస్టారి సహకారం ప్రశంసనీయమని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# సుపరిపాలనలో తొలి అడుగు ఏర్పాట్లు పూర్తి

### ప్రాంగణంలో ప్రత్యేకంగా రౌండ్ టేబుళ్లు - వేదికను పరిశీలించిన అధికారులు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు సుపరిపాలనలో తొలిఅడుగు పేరిట సచివాలయం వెనుక వైపు సోమవారం సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే దాదాపు పూర్తయ్యాయి. ఏర్పాట్లను ఆదివారం మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో కలిసి పరిశీలించారు. ప్రధాన వేదిక, సమావే శ ప్రాంగణంలో సీటింగ్ ఏర్పాట్లు, లైటింగ్, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. రెగ్యులర్‌గా జరిగే సమావేశాలకు భిన్నంగా సుపరిపాలనలో తొలి అడుగు సమావేశం జరగనుంది. మొత్తం సమావేశ ప్రాంగణంలో ప్రత్యేకంగా రౌండ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఈ టేబుళ్ల వద్ద జిల్లాల వారీగా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి కూర్చుని ఆయా నియోజకవర్గాల్లో ఏడాది కాలంలో జరిగిన అభి వృద్ధి, భవిష్యత్‌లో చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రణా ళికలపై విస్తృతంగా చర్చిస్తారు. అంతేగాక వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక అమలు ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టబోయే ప్రణాళికలపై విస్తృతంగా చర్చిస్తారు. సమావేశం అనంతరం అందరితో కలిసి సీఎం చంద్ర బాబు భోజనం చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల న్నీ పూర్తయ్యాయి. సమావేశంలో పాల్గొనే ప్రతినిధులు కూర్చు నేందుకు ప్రధాన వేదికతో కూడిన రౌండ్ టేబుళ్లతో సభా ప్రాం గణం సిద్ధమైంది. దానిని ఆనుకుని సమావేశానికి వచ్చిన సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు రాత్రి భోజనం చేసేందుకు మరో ప్రాంగణం ఏర్పాట్లు పూర్తయ్యా యి. ఈ కార్యక్రమంలో జేసీ భార్గవ్ తేజ్, ప్రణాళికా శాఖ సంయు క్త కార్యదర్శి అనంత శంకర్, గుంటూరు ఆర్డీవో శ్రీనివాస రావు, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్‌రావు, సీఆర్‌డీఏ ఎస్‌ఈ ధనుంజయ్, గుంటూరు డీఎఫ్‌వో శ్రీనివాసరెడ్డి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సింగయ్య మృతి కేసులో..
# జగన్‌రెడ్డిపై కేసు నమోదు

- డ్రైవర్ రమణారెడ్డి, పీఏతో పాటు
- వైవీ, పేర్ని నాని, రజినీలపైనా కేసులు
- పర్యటనలో నిబంధనలు అతిక్రమించారు
- చట్టపరంగా చర్యలు తీసుకుంటాం
- గుంటూరు ఎస్పీ సతీష్‌కుమార్ వెల్లడి

గుంటూరు(చైతన్యరథం): చీలి సింగయ్య మృతిచెందిన కేసులో వైసీపీ నేత జగన్‌రెడ్డిని నిందితుడిగా చేరుస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. రెంటపాళ్ల పర్యటనలో జగన్‌రెడ్డి కారు కిందపడి సింగయ్య మరణించారు. ఇందుకు సంబంధించిన వీడియో వెలు గులోకి వచ్చిన విషయం తెలిసిందే. సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌ను నిందితుడిగా చేర్చినట్టు గుంటూరు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఆదివారం రాత్రి ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్ల డించారు. "ఈనెల 18న జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా గుంటూరులోని ఏటుకూరు రోడ్డులో ప్రమాదం జరిగింది.

రోడ్డు పక్కన తీవ్ర గాయాలతో పడి ఉన్న చీలి సింగయ్యను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించా రు. మృతుని భార్య లూర్ధు ఫిర్యాదు మేరకు తొలుత కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టాం. సీసీ టీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, ఘటనా స్థలంలో ఉన్నవారు తీసిన వీడియోలు పరిశీలించాం. మాజీ సీఎం జగన్ వాహనం కింద సింగయ్య పడినట్టు వీడియోలో ఉంది. ఆ దృశ్యాలు చూశాక.. మళ్లీ సెక్షన్లు మార్చి కేసు నమోదు చేశాం. మాజీ సీఎం జగన్, కారు డ్రైవర్ రమణారెడ్డి, పీఏ నాగేశ్వ ర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు పేర్ని నాని, విడదల రజినీపై కేసు నమోదు చేశాం. దొరికిన ఆధారాల మేరకు దర్యాప్తు చేస్తున్నాం. తాడేపల్లి నుంచి సత్తెనపల్లి వెళ్లేందుకు జగన్‌కు 14 వాహనాలకు అనుమతి ఇచ్చాం. తాడేపల్లి నుంచి కాన్వాయ్ మొదలైనప్పుడు 50 వాహనాల్లో ర్యాలీగా వచ్చారు. చట్టపరంగా చర్య లు తీసుకుంటామని తెలిపారు. కాగా యాక్సిడెంట్‌లో సింగయ్య చనిపోయిన రోజు ఐపీఎస్‌లోని 304ఏ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కెమెరా విజువల్స్‌లో అది జగన్ ప్రయాణిస్తున్న కారు అని తేలడంతో పోలీసులు అలెర్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలోనే ఎఫ్ఐఆర్‌లో సెక్షన్స్ మార్చి కోర్ట్ మెమో పంపాలని అధికా రులు నిర్ణయించారు. ఈ సంఘటన జరిగిన సమయంలో ఉన్న వ్యక్తుల కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు. అప్పుడు బందో బస్తులో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందిని కూడా విచారించే పనిలో ఉన్నారు. కారు డ్రైవర్ రమణారెడ్డిని గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# చేసిన పనికి పశ్చాత్తాపం కూడా లేదా?

- ఆస్పత్రికి తీసుకెళితే బతికేవాడు..
- ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేదా?
- సింగయ్య మృతికి జగన్ బాధ్యత వహించాలి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి తన పబ్లిసిటీ స్టంట్‌ల కోసం అమాయక ప్రజల ప్రాణాలు తీసేందుకు కూడా వెనుకాడటంలేదని విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో విమర్శిం చారు. ఆదివారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడు తూ మంత్రులు, ఎమ్మెల్యేలుగా తాము రోజూ ఎంతో మందిని పరామర్శిస్తుంటామని.. జగన్‌లా ఎవ్వరూ ప్రచారం కోరుకోవ ట్లేదని అన్నారు. పార్టీకి ఇంకా బలం ఉందని చూపించుకునే ప్రయత్నంలో ప్రజల ప్రాణాలు కూడా లెక్క చేయరా అంటూ ప్రశ్నించారు. బెట్టింగ్ అడి.. డబ్బులు పోగొట్టుకుని చనిపోయిన వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లి మరో రెండు నిండు ప్రాణాలు బలి తీసుకున్నారని మండిపడ్డారు. జగన్ కాన్వాయ్ ఢీకొన్న వెంటనే సింగయ్యను ఆసుపత్రికి తరలించి ఉంటే అతని ప్రాణం నిలబడే దని అన్నారు. రోడ్డు పక్కన వెళ్తూ ప్రమాదవశాత్తు ఎవరైనా పడి పోతేనే అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలిస్తుంటామని.. అలాంటిది సొంత పార్టీ కార్యకర్త సింగయ్యను కారుతో ఢీకొట్ట టమే కాకుండా రోడ్డు పక్కకు ఈడ్చేసి వెళ్లిపోవడం మానవత్వం లేకపోవటమేనని మంత్రి విమర్శించారు. చేసిన పనికి కనీసం పశ్చాత్తాపం కూడా లేదని మండిపడ్డారు. పోలీసులు శాంతి భద్రత ల సమస్య అని ముందే చెప్పినా, మాజీ మంత్రులు పోలీసులతో గొడవలకు దిగటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

**జగన్ రాజకీయాలకు అనర్హుడు..**

సింగయ్య మృతికి జగనే పూర్తి బాధ్యత వహించాలని మంత్రి డిమాండ్ చేశారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నా వైసీపీ నేతలెవ్వరూ ఆయనను ఆస్పత్రికి తీసుకెళ్లకుండా రోడ్డు పక్కనే వది లేశారని, వారంతా మానవత్వం మరచిపోయారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఖాళీ అవుతున్న వైసీపీని కాపాడుకోడానికే జగన్ డ్రామాలాడుతున్నారని, ఆయన చేస్తున్నవన్నీ మోసపూరిత పరామ ర్శలు, వాగ్దానాలు..ఆ పార్టీనే ఒక మోసపూరిత పార్టీ అని అన్నా రు. జగన్ రాజకీయాల్లో కొనసాగేందుకు అనర్హుడన్నారు.

# దామోదర రాజనరసింహ పేరుతో సినిమా చేయాలనుంది: బాలయ్య



హైదరాబాద్(చైతన్యరథం): బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి 25వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ. తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఆస్పత్రి చైర్మన్, సినీ హీరో నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతోనో లేక లాభాలు పొందాలనే ఆశతోనో ఈ ఆస్పత్రిని ప్రారంభించలేదు..వ్యక్తిగత నష్టం వల్ల కలిగిన ఆలో చన నుంచి బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పుట్టింది. మా అమ్మ క్యాన్సర్తో మృతిచెందడంతో అందరికీ క్యాన్సర్ చికిత్స అందించా లని మా నాన్న ఎన్టీఆర్ ఈ వైద్యాలయం ఏర్పాటు చేశారు. 110 పడకలతో మొదలై.. నేడు దేశంలోనే అత్యున్నత ఆస్పత్రుల్లో ఒక టిగా గుర్తింపు తెచ్చుకుంది. త్వరలోనే 1000 పడకలతో అమరా వతిలోనూ క్యాన్సర్ వైద్యశాల ఏర్పాటు చేస్తాం. మొదటి దశలో 300 పడకలతో ప్రారంభిస్తాం. మాకు అన్నివిధాలుగా సహకారం అందిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు, ముఖ్యమంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు దామోదర రాజనరసింహ పేరుతో ఒక సినిమా చేయాలని ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

దాతృత్వం కలిగిన నటుడు: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ బాలకృష్ణ దాతృత్వం కలిగిన నటుడు, నేత. అందరికీ మంచి వైద్యం అందిం చాలనేదే బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి లక్ష్యం. రానున్న కాలం లోనూ పేదలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

**తెలంగాణ నలుదిశలా క్యాన్సర్ వైద్యసేవలు: రాజనరసింహ**

తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ తెలంగాణలో క్యాన్సర్ కేసులు పెరుగుతుండటం ఆందోళనకరం. ఏడాదికి 50 నుంచి 55 వేల మంది క్యాన్సర్ బారినపడుతున్నారు. ఎంఎన్‌జే బసవతారకం ఆస్పత్రులతో పాటు జిల్లాల్లోనూ క్యాన్సర్ చికిత్స అందించాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో నలుదిశలా ఈ వైద్యసేవలు అందించేందుకు నాలు గు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**అమరావతి మహిళలపై వ్యాఖ్యలు..**

# వైసీపీ నేత సజ్జలపై క్రిమినల్ కేసు



అమరావతి: వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమిన ల్ కేసు నమోదైంది. తాడేపల్లి పోలీసుస్టేషన్‌లో రాజధాని దళిత జేఏసీ నేత కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. జర్నలిస్ట్ కృష్ణంరాజు రాజధాని మహిళలపై చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు రాజధాని మహిళలు నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారు సంకరజాతి వారని సజ్జల చేసిన వ్యాఖ్యలపై శిరీష ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్ట్‌ని సజ్జల రామకృష్ణారెడ్డి ఆశ్రయించారు. అయితే సజ్జలకు ముంద స్తు బెయిల్ ఇచ్చేందుకు వీలు లేదని హైకోర్ట్‌లో శిరీష తరపున న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ ఇంప్లీడ్ పిటీషన్ వేశారు. ఈ రోజు ఉదయం కేసు రిజిస్టర్ కావడంతో పోలీసుల చర్యలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# ఒక్క క్లిక్‌తో మీ బ్యాంకు ఖాతా ఖాళీ!

*- సైబర్ నేరాలపై అప్రమత్తం : డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా*



అమరావతి (చైతన్యరథం): డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ విని యోగం విస్తృతంగా పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పేర్కొ న్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, సోషల్ మీడి యా ఖాతాలపై సైబర్ దాడులు జరగడం అనేది నేడు సర్వ సాధారణంగా మారిందన్నారు. ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్‌ల వినియోగం పెరగడంతో సోషల్ మీడియా ఖాతాలకు (ఉదా: వాట్సాప్, టెలిగ్రామ్) తెలియని మొబైల్ ఫోన్ నంబర్లు, గ్రూపుల నుంచి (PM KISAN YOJANA no009.apk, ICICI Bank Credit Card Apply.apk, SBI ekyc.apk, YonoSBI.apk ఫైల్స్ తరచుగా వస్తున్నా యన్నారు. కొన్ని ఏపీకే ఫైల్స్‌లో మాల్వేర్, స్పైవేర్ లేదా ట్రోజన్ కోడ్‌లు ఉంటున్నాయన్నారు. యూజర్ తెలియకుండా ఏపీకే ఫైల్స్ ను క్లిక్ చేసిన వెంటనే ఫోన్‌లో ఉన్న వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ డిటైల్స్, పాస్వర్డ్స్, కాంటాక్ట్స్, మెసేజ్‌లు, గ్యాలరీ ఫైల్స్ వంటి వ్యక్తిగత డేటా హ్యాకర్ల చేతిలో పడతాయన్నారు. వాళ్ళు ఒకే ఒక్క క్లిక్ తో ఖాతాలో ఉన్న డబ్బు మొత్తాన్ని ఖాళీ చేయడంతో పాటుగా మొబైల్లో ఉన్న వ్యక్తిగత సమాచారం ఆధారంగా బ్లాక్ మెయిలింగులకు దిగుతారన్నారు. మొబైల్ ఫోనులకు ఎస్ఎంఎస్‌ల ద్వారా వచ్చే ఓటీపీలను కొన్ని యాప్‌లు చోరీ చేస్తున్నాయని తెలిపారు.

వాస్తవ సంఘటన: ఇటీవల సత్యసాయి జిల్లా కనగానిపల్లి ప్రాంతానికి చెందిన ఒక రైతు వాట్సప్ కు కేంద్ర ప్రభుత్వ పథకం అయిన పీఎం కిసాన్ యోజన పేరుతో నకిలీ ఏపీకే ఫైలు రాగా ఆ రైతు దానిని అధికారిక యాప్‌గా భావించి డౌన్లోడ్ చేయడంతో ఆ రైతు యొక్క ఎస్‌బీఐ బ్యాంకు ఖాతా నుంచి రూ.94,000 సైబర్ నేరగాళ్లు కాజేయడం జరిగిందని తెలిపారు.

***హానికరమైన ఏపీకే ఫైల్ దశలవారీ పనితీరు***

1. డౌన్‌లోడ్-ఇంటర్‌నెట్ ద్వారా హానికరమైన యాప్ డౌన్‌లోడ్.
2. ఇన్‌స్టలేషన్-యాప్ ఇన్‌స్టలేషన్.
3. యాక్టివేషన్-యాప్‌ను ఇన్‌స్టలేషన్ చేసిన వెంటనే యాక్టి వేషన్ ప్రక్రియ ప్రారంభమై యాప్‌లో దాగి ఉన్న వైరస్ లేదా హాని కర కోడ్ పనిచేయడం మొదలవుతుంది.
4. సమాచారం దొంగతనం- బ్యాంకింగ్ సమాచారం (లాగి న్ వివరాలు, ఖాతా నంబర్లు), వ్యక్తిగత వివరాలు

(పేరు, చిరునామా, ఫోన్ నంబర్, ఆధార్), కీ లాగింగ్ (టైప్ చేసిన మాటలు/పాస్వర్డ్‌లు), ఓటీపీలు ఉన్న సందేశాలు సైబర్ నేరగాళ్లు కాజేస్తారు.

5. మోసాలు, దొంగతనం- చోరీ చేసిన డేటా ఆధారంగా అక్రమ లావాదేవీలు, మన పేరుతో బ్యాంకు ఖాతాలు తెరవడం, లోన్‌లు, బెదిరింపులు, బ్లాకు మెయిలింగులు.

***సైబర్ నేరగాళ్ల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు***

1. ప్రమాదకర ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దు.
2. గూగుల్ ప్లే స్టోర్ నుంచి మాత్రమే యాప్‌లను డౌన్లోడ్ చేసుకోవాలి.
3. యాప్ అనుమతులను పూర్తిగా పరిశీలించడం. ఒక యాప్‌కు అవసరం లేని పర్మిషన్‌లు (ఉదా: క్యాలిక్యులేటర్ యాప్ కెమెరా అనుమతులు కోరడం) ఉంటే ఆ యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దు.
4. గూగుల్ ప్లే ప్రొటెక్షన్‌ను Play Store `Play Protect` Settings`Scan apps with Play Protectను ఆన్‌చేసి ఉంచండి.
5. ఆధునిక యాంటీ వైరస్/మొబైల్ సెక్యూరిటీ అప్లికేషన్ లను ఇన్స్టాల్ చేసుకోవడం. Avast, Norton, Bitde fender వంటి నమ్మదగిన యాంటీ వైరస్ యాప్‌లను తమ మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడం.
6. బ్యాంకింగ్ యాప్‌లు ఉపయోగిస్తున్నప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, అధికారిక బ్యాంకింగ్ యాప్‌లతో మాత్రమే లావా దేవీలు జరపడం.

అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయొద్దు

ప్రతిఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండి అను మానాస్పద లింకులను క్లిక్ చేయరాదని సూచించారు. అపరిచితు ల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా ఉండటం, బ్యాం కింగ్ లేదా వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయకుండా అప్రమ త్తతతో వ్యవహరిస్తేనే సైబర్ నేరాలకు చెక్ పెట్టవచ్చని సూచించా రు. ఎవరైనా సైబర్ క్రైమ్ బారినపడితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేయడం లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని కోరారు.

# పల్లెల్లో రహదారులకు మహర్దశ

**ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



నందిగాం, (చైతన్యరథం): వైకాపా ఐదేళ్ల పాలనలో గ్రామీణ రోడ్లను పట్టించుకున్న పాపాన పోలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నందిగాం మండల పరిధిలోని పలు రహదారుల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ చాలా గ్రామాల్లో రహదారులు నామరూపాలు కోల్పోయినప్పటికీ కనీస మరమ్మతులు ఐదేళ్ల చేపట్టలేదని ఆరోపించారు. గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. తాగునీరు వంటి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నందిగాం మండల పరిధిలోని నందిగాం గ్రామం ప్రగడ ఇంద్రజమ్మ నివాసం నుంచి ప్రగతి పాఠశాల వరకు,20 లక్షలు నందిగామ గ్రామం ఎంపీపీ పాఠశాల నుంచి పశువైద్య ఆసుపత్రి వరకు రూ.10 లక్షలు, నందిగాం గ్రామం, అంగన్వాడి భగనం భవనం నుంచి గౌడు సారధి నివాసం వరకు రూ 5 లక్షలు, పెంటూరు నుంచి శివాలయం వరకు, నంది నందిగాం పూండి బీటీ రహదారి రూ. 10 లక్షలు, ప్రారంభోత్సవాలు చేపట్టారు. పల్లెల రూపు రేఖలు మారుస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఒక్కటి అమలు చేస్తున్నామని చెప్పారు. పల్లెల్లో రూపు రేఖలు మార్చడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. పెంటూరు నుంచి పోల్లాడ రహదారి శంకుస్థాపన రూ. 5. 85 కోట్లు,బడ బంద కూడలి నుంచి రౌతుపురంవరకు రూ. 3 కోట్లు, కొటియాకొండపేట కూడలి నుంచి కొరియాకొండపేట వరకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

**రూ.600 కోట్లతో ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు**

నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అవసరమైన సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. రూ.600 కోట్ల రూపాయలతో హిరమండలం రిజర్వాయర్ నుంచి నాలుగు మండలాలకు ప్రతి ఇంటికీకుళాయిల ద్వారా తాగునీరు అందిస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విస్తృతంగా టెక్కలి నియోజకవర్గంలో పర్యటించారు. కార్యకర్తలు, అభిమానులు నాయకులు బ్రహ్మరథం పట్టారు. గ్రామస్తుల నుంచి ప్రతివినతి పత్రాన్ని స్వయంగా తీసుకుని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**మూడు విడతల్లో అన్నదాత సుఖీభవ**

అన్నదాత సుఖీభవ పథకం మూడు విడతల్లో అందిస్తామని మంత్రి వెల్లడించారు. పీఎం కిసాన్ యోజన కింద కేంద్రం ఇచ్చే రూ.2వేలు, ఏపీ ప్రభుత్వ వాటా రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమచేయనున్నామని తెలిపారు.

**ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కూడా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి ఎ.సూర్య ప్రకాష్, డి ఈ ఎం.సుధాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారి ఎస్.రామకృష్ణ, ఎం పి డి ఓ కుమార్ పట్నాయక్ ,ఇన్చార్జి తహసీల్దార్ రామారావు, ఈవోపీఆర్డీ తులా రాజారావు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, తదితరులు, పాల్గొన్నారు.





# సీఎం సహాయనిధి పేదలకు వరం



**వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**17 మందికి రూ.12,19,743 చెక్కులు పంపిణీ**

టెక్కలి, (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 17 మందికి చెక్కురూపంలో రూ.12,19 743ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి వర్యులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుగారు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నార.ు ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

టెక్కలి నియోజకవర్గం పరిధిలో (సీఎంఆర్ఎఫ్) చెక్కులు అందుకున్న లబ్ధిదారులుల్లో బి. జానకిరావు(నందిగాం మండలం రూ.42,708, ), బి.శకంతులు (నందిగాం మండలం, 50,861), కె.గణేష్(సంతబోమ్మాళి మండలం,72,500,), పి.సరస్వతి( సంబోతబోమ్మాళి మండలం,20,000),జె. సావిత్రి, (సంతబోమ్మాళి మండలం,52,550),హేమలత(సంతబోమ్మాళి మండలం,87,452), పి.చిన్నారావు(1,09350) ఎం.రాంబాబు(కోటబోమ్మాళిమండలం, 51,500) పి.ఆరుంధ్ర(కోటబోమ్మాళిమండలం,(1,20,000), ఎస్.మోక్షిత(కోటబోమ్మాళి మండలం,66,423) కె.మల్లమ్మ(కోటబోమ్మాళి మండలం 45,000),యశ్వత్ (కోటబోమ్మాళి మండలం, 41,136),టి.వెంటకరమణ(టెక్కలి మండలం,1,13,525,) సీజాత,( టెక్కలి మండలం,2,00,738), ఆర్.కృష్టారావు,(టెక్కలి మండలం,60,000),ఆర్,వెంకటరమణ( టెక్కలి మండలం,30,000)

పి.సుశీల( టెక్కలి మండలం, 40,000), ఉన్నారు.





# నిర్వాసితులకు న్యాయం చేస్తాం

**జిందాల్ బాధితులకు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హామీ**

శృంగవరపుకోట, (చైతన్యరథం): శృంగవరపుకోట మండలం ముషిడిపల్లికి చెందిన గిరిజన రైతులు నిర్వహించిన ర్యాలీలో రైతులను ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి. కలిశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యేతో మాట్లాడారు. 2007లో జిందాల్ అల్యూమినియం ఫ్యాక్టరీకి అతి తక్కువ ధరకు భూములు ఇచ్చామని, పరిశ్రమలో ఉద్యోగాలు కల్పిస్తామని యాజమాన్యం చెప్పిందన్నారు. నేటికీ సుమారు 17 సంవత్సరాల గడిచినా ఎటువంటి ఫ్యాక్టరీ పెట్టకపోగా భూములను ప్రైవేట్ వ్యక్తులకు అధిక ధరకు అమ్ముకోవడంపై అభ్యత్యరం వ్యక్తం చేశారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, భూమి ఇచ్చిన తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిందాల్ కంపెనీ కి భూమిలిచ్చిన భూ నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని త్వరలో గ్రామాలలో అధికారుల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించడం ద్వారా నిజమైన భూ నిర్వాసితులను గుర్తిస్తామన్నారు. వారందరికీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని మన ప్రాంతానికి కంపెనీలు వస్తే మన పిల్లల భవిష్యత్తులు బాగుపడతాయని అందుకుగాను మీరందరూ సహకరించాలని రైతులను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీనివాసరాజు,ప్రధాన కార్యదర్శి జూత్తాడ రామసత్యం, ఆడారి మహేష్, శివ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**ఆర్యావటంలో రూ.20.73 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి సుభాష్**

కాజులూరు, (చైతన్యరథం): పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని, ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం కాజులూరు మండలం ఆర్యావటం గ్రామంలో రూ. 20.73 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను, సీసీ రోడ్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి



మంజూరైన మార్కెట్ షెడ్డు నిర్మాణానికిరూ. 5 లక్షలు, నాలుగు సిమెంట్ రోడ్ల నిర్మాణం నిమిత్తం రూ.12.80 లక్షలు, సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ. 2.53 లక్షలు, అండర్ గ్రౌండ్ పీవీసీ పైప్ డ్రైన్ నిర్మాణానికి రూ.1.2 లక్షలు మొత్తం వెరసి రూ. 20.73 లక్షలుతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. అలాగే పంచాయతీ పారిశుధ్య నిర్వహణ కోసం స్వచ్ఛభారత్ నిధులతో సమకూర్చిన ట్రాక్టర్ ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. దశలవారీగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. గడచిన ఏడాది కాలంలో రామచంద్రపురం నియోజవర్గాన్ని రూ.125 కోట్లతో అభివృద్ధి చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ సూర్యవతి, జడ్పిటిసి వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ రాయుడు ఈశ్వరి, పంచాయతీ సెక్రెటరీ కుడిపూడి సూరిబాబు, కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా సీఎం చంద్రబాబు

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేసిన ఎమ్మెల్యే**

గోపాలపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం బంధాపురం, దుద్దుకూరు,దేవరపల్లి పల్లంట్ల గ్రామాల్లో పర్యటించారు. వైద్యం చేయించుకున్న వారి కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే చొరవతో వచ్చిన చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ప్రతీ ఇంటికీ వెళ్లి వారి బాగోగలను ఆరా తీశారు. ఆపదలో సీఎం ఆదుకుంటారని భరోసా ఇచ్చారు.

# కూటమిది ప్రజాపాలన... వైసీపీది రాక్షసపాలన

**పురపాలక మంత్రి నారాయణ**

నెల్లూరు, (చైతన్యరథం): 11 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్, 4 వ డివిజన్ జాకీర్హుస్సేన్ నగర్ లలో ఎన్టీఆర్ సుజల సురక్ష మంచినీటి ప్లాంట్ లను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారు ప్రారంభించారు. ముందుగా డివిజన్ కి విచ్చేసిన మంత్రికి టిడిపి శ్రేణులు, స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్లాంట్ ల వద్ద మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2 రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ అందించిన మంత్రి నారాయణకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. మంచినీటి దాతగా మంత్రిని మహిళలు అభివర్ణించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారు మాట్లాడుతూ 2014 లోనే 6 లక్షలలీటర్ల మినరల్ వాటర్ రెండురూపాయలకే ఇవ్వాలని సంకల్పించామన్నారు. అందుకోసం రూ.2 .75 కోట్లతో పనులు కూడా మొదలు పెట్టామని గుర్తు చేశారు. మూడు మదర్ ప్లాంట్ లు, 120 మినీ ప్లాంట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని గతప్రభుత్వం మాపై కోపంతో ఆ పనులను ఆపేసిందని మండిపడ్డారు. రూ.550 కోట్లతో సంగంబ్యారేజ్ నుంచి మంచినీటిని తెచ్చే ప్రాజెక్ట్ ప్రారంభించామన్నారు. దోమలు లేని నగరం కోసం రూ.550 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభించామని తెలిపారు. అయితే గత ప్రభుత్వం వాటినీ నిర్వీర్యం చేసి 900 కోట్లు వృధా చేసారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్ళీ ప్లాంట్ల పనులు ప్రారంభించామన్నారు. ఇప్పటికే రెండు మదర్ ప్లాంట్ లు పూర్తయ్యాయని చెప్పారు. మరో మదర్ ప్లాంట్ త్వరలో పూర్తవుతుందన్నారు. 30 వేల ఇళ్ళకి రెండురూపాయలకే 20 లీటర్ల స్వచ్ఛమైన నీరు అందిస్తామని స్పష్టం చేశారు. పార్కులు కూడా అన్నిహంగులతో సిద్ధం చేస్తున్నామన్నారు. నెల్లూరు నగరం అభివృద్ధి లక్ష్యంగా చేపడుతున్న పనులకు వెతుతుంటే వేలాదిమంది ప్రజలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారని మంత్రి సంతోషం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. అయితే కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ చూసి వైఎస్సార్సీపీ అక్కసు వెళ్లగక్కుతోందని ఎద్దేవా చేశారు. తమది ప్రజా ప్రభుత్వమని... ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి తమ లక్ష్యమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీది రాక్షస ప్రభుత్వమని... కేసులు, దాడులు, కక్షలు కార్పణ్యాల మీదే వాళ్ళు దృష్టిపెట్టారని మండిపడ్డారు. దాంతో అభివృద్ధిని గాలికొదిలేశారని ఎద్దేవా చేశారు. అయితే సీఎం చంద్రబాబు నాయుడి ఆధ్వర్యంలో రాష్ట్రానికి చక్కటి పాలన అందుతోందన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు గాడిలో పడుతున్నాయని మంత్రి నారాయణ ఘంటాపదంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పిటీసి విజేతారెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్ అరుణ, డివిజన్ ప్రెసిడెంట్ లు నాగేంద్ర, నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి తిరుమల నాయుడు, టీడీపీ ముఖ్యనేతలు, అభిమానాలు తదితరులు పాల్గొన్నారు.




# ఘటనలో యువకుల మృతి అత్యంత బాధాకరం

**సీతపల్లి వాగులో మృతి చెందిన యువకుల**

**కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల**

**అన్ని విధాలుగా వారి కుటుంబసభ్యులకు అండగా ఉంటామని భరోసా**

రంపచోడవరం, (చైతన్యరథం): కోరుకొండ మండలం కోటికేశవరం గ్రామానికి చెందిన సీతపల్లి వాగులో స్నానానికి దిగి పీతల రాకేష్ (21), మంచం శ్రీ హర్ష మృతి చెందిన ఘటనతో కోటి కేశవరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆదివారం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రంపచోడవరం ప్రభుత్వం ఆసుపత్రికి వెళ్లి పోస్ట్ మార్టం చేయించి మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించి వారికి మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ బుధవారం కోటికేశవరం గ్రామానికి చెందిన కొద్ది మంది యువకులు సీతపల్లి వాగు వద్దకు వెళ్లారన్నారు. అక్కడ వాగులో స్నానం చేస్తుండగా ఇద్దరు యువకులు గల్లంతై మృతి చెందడం బాధాకరమన్నారు. రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించామన్నారు. ఈ సమయంలో వారి కుటుంబసభ్యులకు అండగా ఉండేందుకు ఎమ్మెల్యే సొంత నిధులు నుండి కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 2 లక్షలు రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రంపచోడవరం నియోజకవర్గం వీరమహిళ పండా వరలక్ష్మి పోతురాజు తెలుగుదేశం, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు పెద్దపీట

**కష్టించి పని చేసే నాయకులకు తగిన గుర్తింపు**

**మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి సుభాష్**

మండపేట, చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే బీసీలకు పెద్దపీట వేసి, వారికి రాజ్యాధికారం దక్కేలా కృషి చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్గా చింతపల్లి రామకృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా




పాల్గొని మాట్లాడారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, ఇరిగేషన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం విజయవంతంగా జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ.. రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన పదవులు బీసీలకు కల్పించామన్నారు. గత వైసిపి పాలనలో రిజర్వేషన్ల కోత పెట్టి బీసీలకు రాజ్యాధికారం తగ్గకుండా అడ్డు తగిలారన్నారు. బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో 42,456 కోట్లు కేటాయించి వారి సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఇచ్చి గౌరవించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే మండపేట మార్కెట్ చైర్మన్ గా చింతపల్లి రామకృష్ణకు అవకాశం దక్కిందని అన్నారు. తొలుత ఓపెన్ టాప్ వాహనంలో మంత్రి సుభాష్ తో పాటు నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ తదితరులు ప్రజలకు అభి వాదం చేస్తూ ఊరేగింపుగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుల జోగేశ్వరరావు, జనసేన ఇన్చార్జి, ఇరిగేషన్ బోర్డు కమిటీ చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గూడల జయబాబు,మాజీ ఎమ్మెల్సీ వివివి చౌదరి, వీరెడ్డి, పిల్లి సత్తిబాబు, చుంద్రు ప్రకాష్, మట్టా నాగబాబు, కూటమి నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ కు, వైస్ చైర్మన్ బాపిరాజు కు, పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సైకిల్ రేస్ విజేతలకు అభినందనలు

**బహుమతులు అందజేసిన చీరాల, బాపట్ల ఎమ్మెల్యేలు**

చీరాల, (చైతన్యరథం): వాడరేవు గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన చీరాల సైకిల్ రేస్ 2025 విజేతలకు చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అభినందనలు తెలిపారు. 60 కిలోమీటర్ల విజేతలు సిద్ధార్థలింగ్, కర్ణాటక కు రూ. లక్ష, అర్షద్ ఫరీద్ ఢిల్లీకి రూ. 50 వేలునవీన్ కర్ణాటకకు 30 వేలు సంజయ్ పటేల్ మహారాష్ట్రకు 20 వేలు, సుదేవ్ కేరళకు పదివేలు, బాసు కర్ణాటకకు పదివేలు, వరుణ్ కర్ణాటకకు 5, వేలు అందజేశారు. 20 కిలోమీటర్ల రేసులో విజేతలు ఎస్ అబ్రహం తమిళనాడుకు 50 వేలు, రాజా పాండి



తమిళనాడుకె 30 వేలు సోహెల్ రియాజ్ మహారాష్ట్ర 20 వేల రూపాయలు అందజేశారు. విజేతలకు చీరాల శాసనసభ్యుడు మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల శాసనసభ్యుడు వేగసేన నరేంద్ర వర్మ, చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ బహుమతులకు ప్రధానోత్సవంలో పాల్గొన్నారు. చీరాల వాస్తవ్యులు దగ్గుబాటి హరి ప్రసాద్ రావు 75 సంవత్సరాల వయసులో 60 కిలోమీటర్స్ రేసులో పాల్గొని 54 కంప్లీట్ చేసినందుకు ఎమ్మెల్యే అభినందించి వారిని సత్కరించారు. అలాగే 60 కిలోమీటర్స్ రేస్‌లో పాల్గొన్న రాజమండ్రి వాస్తవ్యులు వేణుగోపాల్ 20 కిలోమీటర్లు పూర్తి చేసిన పాకాల పాండు (శబరిమల సైకిల్ యాత్ర 10 సార్లు చేశారని తెలిసి ఆయనకు 10000 రూపాయలు కన్సోలేషన్ బహుమతి అందజేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ సైకిల్ ఛాంపియన్షిప్ కార్యక్రమంలో సక్సెస్ అవ్వడానికి కారకులైన పోలీస్ డిపార్ట్మెంట్ హాస్పిటల్స్ సిబ్బంది, నిర్వహణా బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు.



ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరయిన చెక్కులను పెనమలూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలోఎమ్మెల్యే బోడే ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పని చేయండి : ఆర్డీవో సాయిశ్రీ

జమ్మలమడుగు, (చైతన్యరథం): రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బందిపై చెడ్డపేరు లేకుండా ఎప్పటికప్పుడు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలకు వెనువెంటనే న్యాయబద్ధంగా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ సూచించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయ సభాభవనంలో డివిజన్‌స్థాయిలో రెవెన్యూడే కార్యక్రమం, సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అన్ని శాఖల కన్నా రెవెన్యూ శాఖ చాలా ఉన్నతమైందన్నారు. రెవెన్యూ శాఖలో కిందిస్థాయి నుంచి ప్రజలకు ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. ప్రభుత్వం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ దినోత్సవాన్ని రాష్ట్రమంతటా జరుపుకోవడం జరిగిందన్నారు. అనంతరం డివిజన్ పరిపాలన అధికారి ఇక్బాల్‌బాష మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవలు అందించడమే రెవెన్యూ శాఖ లక్ష్యమన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రకు రేణిగుంటలో ఘనస్వాగతం

**పాల్గొన్న చిత్తూరు టీడీపీ నేతలు**

రేణిగుంట, (చైతన్యరథం): తొండమనాడు దగ్గర మిత్ర బిల్డర్స్ డెవలపర్స్ బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్ అండ్ మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు టీడీపీ చిత్తూరు జిల్లా ఇంచార్జ్ సి ఆర్ రాజన్ మిత్ర బిల్డర్స్ అండ్ డెవలపర్స్ బ్రోచర్ యాజమాన్యం గోపి కృష్ణ, బాలజి, కుమారి భావన, చంద్రగిరి జనసేన సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి మహేష్ రెడ్డి రాఘవ ఉమాపతి రెడ్డి శేఖర్ బాల అయ్యప్ప నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మిత్ర పిల్లర్స్ అండ్ డెవలపర్స్ బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమాన్ని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి ప్రారంభించారు. యాజమాన్యం తక్కువ ధరలో వెంచర్ ప్రారంభించారని, సముచిత ధరలతో ప్రజలకు అందిస్తారని అని మరింత అభ్యుదయంగా ఈ వెంచర్ను ప్రారంభించారని తెలియజేస్తు మిత్ర బిల్డర్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్రకు మిత్ర డెవలప్ సంస్థ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



# అంబేద్కర్ ఆశయసాధనకు కృషి

**- శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**

శృంగవరపుకోట, (చైతన్యరథం): శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సార్వత్రిక ఎన్నికల సమయంలో జామి మండలం పావడ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి సహకరిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా



నేడు అంబేద్కర్ 15వేల రూపాయలు అంబేద్కర్ యువజన సేవా సంఘం వారికి అందజేశారు. ఆదివారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ ఆధునిక భారతదేశ చరిత్రను చూస్తే అంబేద్కర్ ముందు అంబేద్కర్ తరువాత అని చెప్పుకోవాలన్నారు. ఎన్నో తరాలుగా సమాజంలో పాతుకొని పోయిన మూఢ నమ్మకాలు, మనుషులకు మధ్య నిలబడిన అడ్డుగోడలను కూకటి వేళ్ళతో సహా పెకిలించి వేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఆయన కలలుగన్న విధంగా మనందరం కలిసిమెలిసి తెలిపారు. ఈ కార్యక్రమంలో పావాడ సర్పంచ్ జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి వర్రీ రమణ, రెడ్డి పైడి బాబు,లక్ష్మి,ధనియాల పైడిరాజు తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో రొట్టెల పండుగకు భారీ ఏర్పాట్లు

**అధికారులతో సమీక్ష నిర్వహించిన పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు బారా షాహిద్ దర్గాలో రొట్టెల పండగ ఏర్పాట్లపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన 415 సంవత్సరాల చరిత్ర కలిగిన నెల్లూరు బారా షాహిద్ దర్గాలో ఈ ఏడాది అంగరంగ వైభవంగా రొట్టెల పండుగ నిర్వహించనున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు బారాషాహిద్ దర్గాలో రొట్టెల పండుగ ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో ఆదివారం సాయంత్రం



మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా దర్గాకు విచ్చేసిన మంత్రి నారాయణకు రూరల్ ఎమ్మెల్యే సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి , దర్గా కమిటీ , టీడీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జులై ఆరు నుంచి ఆరు రోజులపాటు జరగనున్న రొట్టెల పండగ ఏర్పాట్లపై శాఖల వారీగా మంత్రి సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, పారిశుద్ధ్యం పై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా రద్దీకి తగ్గట్టు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ మేరకు ఈ నెల 30 తేదీలోపు ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారు మాట్లాడుతూ నెల్లూరు బారాషహీద్ దర్గాకు 415 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. ఇక్కడ మతసామరస్యానికి ప్రతీకగా రొట్టెల పండుగ జరుపుకొంటారని తెలియజేశారు. బారా షాహిద్ దర్గా స్వర్ణాల చెరువులో రొట్టెలు పట్టుకొంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. అందుకే ప్రతీ ఏడాదీ దర్గాకు భక్తుల రద్దీ పెరుగుతుందని తెలిపారు. గతంలో పారిశుధ్య సమస్య వల్ల భక్తులు ఇబ్బంది పడేవాళ్లని గుర్తు చేశారు. 2014 లో సమూలమైన మార్పులు తెచ్చామన్నారు. స్వర్ణాల చెరువులో ఘాట్ ఏర్పాటు చేసి నీరు కలుషితం కాకుండా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహణ సరిగా జరగలేదని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది రొట్టెల పండుగను అంగరంగ వైభవంగా జరిపిస్తామని మంత్రి మాటిచ్చారు. శానిటేషన్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ 2014 లో నారాయణ సార్ మంత్రిగా ఉన్నప్పుడు రొట్టెల పండగని రాష్ట్ర పండగగా ప్రకటించారని గుర్తు చేశారు. మతసామరస్యానికి ప్రతీకగా రొట్టెల పండుగ జరుగుతోందన్నారు. రొట్టెల పండుగకు ప్రతీ ఏడాది భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని తెలియజేశారు. టీడీపీ హయాంలో రొట్టెల మార్పిడికి ఘాట్, టాయిలెట్స్ ఏర్పాటు చేసామన్నారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో శానిటేషన్ కి పెద్దపీట వేశారని తెలిపారు. మంత్రి చొరవతో 9 కోట్లతో జీ ప్లస్ వన్ మస్జిద్ వచ్చే పండుగలోపు నిర్మిస్తామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డీఎస్పీ సింధు ప్రియ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, వివిధశాఖల విభాగాధిపతులు, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# విస్తృత ఉద్యమంగా మారిన యోగాంధ్ర

**ముఖ్యమంత్రి చంద్రబాము విజన్, మంత్రి లోకేష్ సామర్థ్యానికి నిదర్శనం, పధానమంత్రి ప్రశంసలతో జాతీయ స్థాయిలో గుర్తింపు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని వెల్లడి**



ఒంగోలు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన "యోగాంధ్ర" కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో గొప్ప మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్, ప్రకాశం జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు డా. నూకసాని బాలాజీ తన అభినందనలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, యువత, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన "యోగాంధ్ర" కార్యక్రమంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యక్తిగతంగా ప్రశంసలు తెలియజేయడం గర్వకారణమన్నారు. ఈ విజయం నారా లోకేష్ నాయకత్వ సామర్థ్యం, దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. "యోగాంధ్ర" విజయవంతం కావడం ద్వారా యువతలో ఆరోగ్యపరమైన జీవనశైలిపై స్పష్టమైన అవగాహన కలుగజేసిందన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఉద్యమాల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఇది కీలకమైన మైలురాయిగా అభివర్ణించారు. యోగాంధ్ర వంటి మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఒక విస్తృత యోగా ఉద్యమంగా మారిందన్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో, ప్రజా భాగస్వామ్యాన్ని సాధించడంలో ఇది ఒక నూతన ప్రయోగంగా నిలిచిందన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందటం ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందన్నారు. ఈ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌ల నాయకత్వాన్ని అభినందించడంతోపాటు గిన్నిస్ రికార్డు సాధించడం, ప్రధానమంత్రి ప్రశంసలు పొందటం రాష్ట్రానికే గౌరవప్రదమైన ఘనత అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

## పల్లా సింహాచలం సేవలు చిరస్మరణీయం

**నెల్లూరు టీడీపీ నేతల నివాళి**

నెల్లూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ తండ్రి సింహాచలం మాజీ ఎమ్మెల్యే సింహాచలం పెద్దకర్మకు హాజరైన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ చంచల బాబు యాదవ్ సీతారాంపురం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతల శ్రీనివాసులు హాజరయ్యారు. సింహాచలం చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు నివాళి అర్పించారు. మనసున్న మహారాజు సింహాచలం మన మధ్య లేనిది తెలుగుదేశం పార్టీకి మనకు తీరని లోటని నివాళి అర్పించారు.






**నా సంకల్పానికి బలమిచ్చిన నారాయణ మాస్టారు**

రెండున్నర శతాబ్దాల చరిత్ర కలిగిన నెల్లూరు వీఆర్ హైస్కూలును పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసిన మంత్రి పొంగూరి నారాయణ గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. నారాయణ గారు పట్టుదలతో పూర్తిస్థాయి డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, అత్యాధునిక హంగులతో తాను చదువుకున్న స్కూలును అభివృద్ధి చేశారు. గత ప్రభుత్వం నిర్వహించలేక మూసేసిన ఈ స్కూలులో ప్రస్తుతం అడ్మిషన్స్ ముగిసాయి అని బోర్డు పెట్టడం మార్పునకు నిదర్శనం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం గత ఏడాది కాలంగా నేను చేస్తున్న కృషికి నారాయణ మాస్టారి సహకారం ప్రశంసనీయం.

**.... నారా లోకేష్,**
**రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి.**



## చెన్నకేశవుడి సన్నిధిలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

**స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్ష**
**ప్రజల్లో ఆనందం కనిపిస్తోందని సంతృప్తి**

సర్వేపల్లి, (చైతన్యరథం): తోటపల్లి గూడూరు మండలం కొత్తపాళెంలో శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవదేవేరులను సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దర్శించుకున్నారు. సోమిరెడ్డికి కొత్తపాళెం వాసులు ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. శ్రీ చెన్నకేశవస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని సోమిరెడ్డి ఆకాంక్షించారు. శ్రీ చెన్నకేశవస్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయ పునర్నిర్మాణ పనులను టీటీడీ సహకారంతో చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. ఏ ఊరికి వెళ్లినా ఆడపడుచులు ఆనందంగా ఉన్నారన్నారు. తల్లికి వందనం నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని వెల్లడించారు. ఎంత మంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా రూ.13 వేలు చొప్పున ప్రభుత్వం నిధులు జమ చేస్తోందన్నారు. ఏదైనా కారణంతో లబ్ధి చేకూరని వారికి జూలై 5వ తేదీ నుంచి నిధులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలు అందడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ పథకం కూడా అమలు చేయబోతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.6 వేలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి రూ.20 వేలు అందించనున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం పథకం అమలుకానుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా సామాజిక పింఛన్ రూ.4 వేలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశేనన్నారు. బీహార్ లో ఇప్పటి వరకు పింఛన్‌గా ఇస్తున్నది 400 రూపాయలు మాత్రమేనన్నారు. త్వరలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో రూ400 నుంచి రూ.700కి పెంచినట్లు తాజా వార్తల్లో చూశామన్నారు. సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం కొత్త చరిత్ర సృష్టిస్తుంటే వైసీపీ, సాక్షి కడుపు మంటతో అల్లాడుతున్నాయన్నారు. ఎవరు ఏమనుకున్నా పెట్టుబడులు, పరిశ్రమలతో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరగాలని, వృద్ధి రేటులో పెరుగుదల సాధించి అందరూ బాగుండాలని కోరుకుంటున్నామన్నారు.



# నిరుపేద విద్యార్థులకు మాత్రమే వీఆర్ హైస్కూల్లో ప్రవేశాలు

**పురపాలక మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడి**

నెల్లూరు, (చైతన్యరథం): నేటి తన ఉన్నత స్థితికి కారణమైన విద్యాబుద్ధులు నేర్పినటువంటి వీఆర్‌సీ పాఠశాలను అభివృద్ధి చేయటం కనీస బాధ్యతగా భావించి ఆధునికరించామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు వీఆర్ హై స్కూల్లో చేస్తున్న అభివృద్ధి పనుల పురోగతిని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలసి మంత్రి నారాయణ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వినూత్నంగా ప్రవేశపెట్టిన పి - 4 పద్ధతిలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. చిన్నతనంలో తనకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రస్తుత స్థితికి కారణమైన వీఆర్సీ పాఠశాలను అభివృద్ధి చేయటం కనీస బాధ్యతగా భావించానన్నారు. ఇందుకు తన కుమార్తెలు ముందుకు వచ్చి పాఠశాల ఆధునీకరణలో భాగం పంచుకున్నారన్నారు. పేద, నిరుపేద విద్యార్థులకు ప్రాధాన్యతనిచ్చి వారికి అడ్మిషన్లు కల్పించడం జరిగిందన్నారు. అయితే అడ్మిషన్ల కోసం విపరీతమైన డిమాండ్ వచ్చిందన్నారు. దాంతో ఒకటి నుండి 9వ తరగతి వరకు రెండు సెక్షన్లకు బదులుగా మూడు సెక్షన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో అతి పేద విద్యార్థులను గుర్తించి ప్రవేశాలు కల్పించామన్నారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేసి అతి తొందరలో క్లాసులు ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం అందించే యూనిఫామ్‌కు అదనంగా నారాయణ విద్యాసంస్థల ద్వారా మరో నాలుగు జతలు యూనిఫామ్‌ను అందిస్తామని, అదేవిధంగా పాఠశాలకు దగ్గరగా ఉన్న విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందిస్తామన్నారు. దూర ప్రాంత విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం సైతం కల్పిస్తున్నామన్నారు. అలాగే నారాయణ విద్యాసంస్థల ద్వారా అవసరమైన ఫ్యాకల్టీ, బుక్స్ అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 విధానంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పారిశ్రామికవేత్త డీఎన్ఆర్ గ్రూపు ఆధ్వర్యంలో రెండు పాఠశాలను ఆధునికరిస్తామన్నారు. పేదరికంలో పుట్టిన వారు పేదరికంలోనే మగ్గిపోకూడదనే ఉద్దేశంతో, విద్య ద్వారానే ఉన్నత స్థితికి ఎదుగుతారని భావించి, కేవలం పేదల కోసమే విఆర్సి పాఠశాలను మంత్రి నారాయణ ఆధునికరించారని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తలచిన ప్రతి కార్యక్రమాన్ని ఆచరణలో చేసి చూపించే నిరంతర శ్రామికుడు మంత్రి నారాయణ అని అన్నారు. నిరుపేదల చదువు కోసం ఇంత పెద్దఎత్తున కోట్ల రూపాయల నిధులు వెచ్చించి వి ఆర్ సి పాఠశాలకు పూర్వవైభవం తెస్తున్న నేత మంత్రి నారాయణ యని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. కేవలం సంవత్సర కాలంలోనే మంత్రి నారాయణ చేసిన అభివృద్ధి పనులు అందరి కళ్ళ ముందు కనబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్, క్లస్టర్ ఇంచార్జ్, టీడీపీ నేతలు, కార్పొరేషన్ ఇంజినీర్లు పాల్గొన్నారు.







గుడిబండ మండలం తిమ్మాలాపురం గ్రామం వైసిపి వార్డ్ మెంబర్, మడ్డి మారప్ప ,ఈరన్న వైసిపి పార్టీకి రాజీనామా చేసి మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారి ఆధ్వర్యంలో టిడిపిలో చేరడం

## యోగాంధ్ర సక్సెస్‌ను జీర్ణించుకోలేని జగన్

### కదిరి ఎమ్మెల్యే కందికుంట



కదిరి, (చైతన్యరథం): గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ సాధించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీఅధికారులకు, పోలీస్ శాఖ,ప్రజలందరికీ కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేష్‌ను స్వయాన దేశ ప్రధాని నరేంద్ర మోడీ యావత్ ప్రజల ముందు ఆయన నాయకత్వ పటిమపై అభినందించడంతో జగన్ మోహన్ రెడ్డి జీర్ణించలేక పోతున్నారన్నారు. యోగాంధ్ర కార్యక్రమం పై జగన్ మోహన్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

# మామిడి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హామీ

చంద్రగిరి, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతులకు సుమారు 200 కోట్లు చెల్లించేందుకు సిద్ధపడిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వెల్లడించారు. మామిడి రైతులు అధైర్య పడవద్దు చివరి కిలో వరకు కిలో కు 4 రూ అదనపు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. మామిడి రైతుల కష్టాలు ప్రభుత్వానికి నివేదించామన్నారు. అందులో భాగంగానే మంత్రి దామలచెరువుకు రావడం జరిగిందన్నారు. గుజ్జు పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడి మరింత రేటు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు.ర్యాంపుల వద్ద ప్రత్యేక బృందాలను నియమించి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, వ్యవసాయ శాఖ ఏపీఎం ఇతర అధికారులను మ్యాంగో నగర్‌లోనే ఉండి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించామన్నారు.



### దిగ్గజాల సౌజన్యంతో

# నెల్లూరులో మరో రెండు స్కూళ్ళు

### మంత్రి నారాయణ సంస్థలకు పోటీగా వీఆర్ పాఠశాల

### వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజీజ్

నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని వీఆర్ ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, సుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, నారాయణ చేసిన పని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక విప్లవమని తెలిపారు. పేదవారికి అత్యున్నత స్థాయి విద్యను అందించాలని చదువు లేక వెనకబడ్డామన్న ఆలోచన ఏ ఒక్కరికి రాకూడదని వీఆర్ పాఠశాలను పునరుద్ధరించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ఇంత చక్కగా చేయొచ్చని మంత్రి నారాయణ నిరూపించారన్నారు. ఆయన కట్టిన ప్రభుత్వ పాఠశాల ఆయన విద్యాసంస్థలకు పోటీగా నిలిచిందని అన్నారు. ఎంపీ వీపీఆర్ డీఎన్నార్ గ్రూపుల సహకారంతో నెల్లూరులో మరో రెండు పాఠశాలలు రాబోతున్నాయని ఆయన తెలిపారు. వారిని ప్రోత్సహించిన మంత్రి నారాయణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజాసేవ చేయడమే కాదు ప్రజాసేవను ప్రోత్సహించడం కూడా నాయకత్వపు లక్షణాలని పేర్కొన్నారు. నారాయణ లాంటి వ్యక్తి జిల్లా రాష్ట్ర ప్రజలకు దొరకటం మన అదృష్టం అని తెలిపారు.



## వాసవీ దేవస్థానం పాలకవర్గానికి ప్రభుత్వ విప్ సౌమ్య అభినందన

### మర్యాదపూర్వకంగా కలిసిన సభ్యులు

నందిగామ, (చైతన్యరథం): పట్టణంలోని కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం పాలకవర్గ కొత్త అధ్యక్షుడు చవట నాగేశ్వరరావు కార్యదర్శి బుల్లబ్బాయి కోశాధికారి మారం వెంకట సత్యనారాయణ (ఎండి) ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలతో కలిసి పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తంగిరాల సౌమ్య తెలియజేశారు.




# ఆర్డీటీకి అండగా పోరాటం ఉధృతం

### అనంత ర్యాలీలో కదం తొక్కిన క్రికెటర్లు, కేంద్రం వెంటనే ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించాలని డిమాండ్

అనంతపురం, (చైతన్యరథం): అనంతపురం జిల్లా అనంతపురం పట్టణంలో అనంతపురం జిల్లా క్రికెటర్ల ఆధ్వర్యంలో గత 55 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో విశిష్ట సేవలు అందించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డీటీకి మద్దతుగా పెద్ద ఎత్తున భారీ ర్యాలీని నిర్వహించారు జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు ఆర్డీటి కోసం కదం తొక్కారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి యువ క్రికెటర్లు అసోసియేషన్ సభ్యులు మాజీ రంజీ క్రీడాకారులు ప్రస్తుత రంజీ క్రీడాకారులు మహిళా క్రికెటర్లు పెద్ద ఎత్తున పాల్గొని సేవ్ ఆర్డీటీ అంటూ నినాదాలు చేస్తూ అనంతపురం నగరాన్ని హోరెత్తించారు జిల్లా క్రికెటర్ల ర్యాలీ అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ దగ్గర ప్రారంభమై కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద సభ అనంతరం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెటర్ల సభలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆర్డీటీకే అన్ని విధాలుగా క్రికెటర్లందరు తోడుగా ఉంటామని వారి సేవలు జిల్లాలో కొనసాగాలని డిమాండ్ చేశారు మాజీ అధ్యక్షులు పగడాల మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో గత 50 సంవత్సరాలు పైగా ఆర్డిటి అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసిందని ఇప్పుడు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆర్డీటీకి అండగా ఉంటూ జిల్లాలో ఆర్డీటీ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సభాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూకేంద్రం వెంటనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను విజయవంతం చేసినందుకు మచ్చా రామలింగారెడ్డి సభాధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు రాబోవు రోజుల్లో మరిన్ని ర్యాలీలు సీనియర్ క్రికెటర్లు నిర్వహిస్తారని ఆర్డీటి జిల్లాలో పని చేసేంతవరకు మా క్రికెటర్ల పోరాటం కొనసాగుతుందని జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు అందరూ సహకరించాలని మచ్చా కోరారు ఐపీఎల్ క్రీడాకారుడు విజయకుమార్ మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కోగటం విజయభాస్కర్ రెడ్డి డిప్యూటీ మేయర్, భీమలింగారెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, షాబుద్దీన్, ప్రసాద్ రెడ్డి, రంజి క్రికెటర్లు సురేష్ లు మాట్లాడారు కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు మాజీ సెక్రటరీ శ్రీనివాసులు, కమలాకర్ నాయుడు, సీతారామారావు రవీంద్రనాథ్ చంద్రమోహన్ రెడ్డి మాజీ రంజీ క్రికెటర్లు ఫయాజ్, షాషావలి, మురళి, సర్దార్, సాగర్, విజయ్ రాజు, దాదా కలందర్, సాదిక్ తదితర క్రికెటర్లు పాల్గొన్నారు. ర్యాలీ కి ముందు ప్రస్తుతం సీనియర్ ఆడుతున్న రంజి క్రికెటర్లు వినయ్ కుమార్, మచ్చా దత్త రెడ్డి, వీరారెడ్డి దీపక్ ర్యాలీ ముందు భాగంలో ఉంటూ ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వరకు పాల్గొని యువ క్రికెటర్లకు స్ఫూర్తి నింపారు ఆర్డీటీకి అండగా నిలుద్దాం ర్యాలీ ఆదివారం ఉదయం క్లాక్ టవర్ దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీ టవర్ క్లాక్ నుంచి ప్రారంభమైంది సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ కలెక్టర్ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వరకు కొనసాగింది జిల్లా కార్యదర్శి భీమలింగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లతో ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీని నిర్వహించి ఆర్డీటీకి అండగా జిల్లాలోని క్రికెటర్లు నిల్వడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి బాబాదాదు మస్తాన్ శర్వస్ వాలి, నరేష్ మహిళా క్రికెటర్లు, రాధిక, లత, గౌసియా, ధనలక్ష్మి, మంజుల క్రికెట్ కోచ్ లు తదితరులు పాల్గొన్నారు





# నక్సల్స్‌ను నిద్రపోనివ్వం

## హెూంమంత్రి అమిత్‌షా



రాయపూర్: వర్షాకాలం సీజన్‌లోనూ నక్సల్స్‌ను విశ్రాంతి తీసుకోనీయమని, నక్సల్స్ ఏరివేత ఆపరేషన్ ఆ సీజన్‌లోనూ కొనసాగుతుందని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా హెచ్చరించారు. నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని నవ రాయ్‌పూర్ అటల్ నగర్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు అమిత్‌షా ఆదివారం శంకుస్థాపన చేశారు. గత ఏడాది జనవరి నుంచి రాష్ట్రంలోని వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 400 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయని అమిత్‌షా ఈ సందర్భంగా చెప్పారు. ప్రతిసారి రుతుపవనాల సీజన్‌లో సహజంగా నక్సల్స్ రెస్ట్ తీసుకుంటూ ఉంటారని, కానీ ఈసారి ఆ సీజన్‌లోనూ వారిని నిద్రపోనీయమని, 31/3 (2026 నాటికి నక్సల్స్ నిర్మూలన) లక్ష్యం సాధించే దిశగా మరింత ముందుకు దూసుకువెళ్తామని చెప్పారు. నక్సల్స్ లొంగిపోవాలని, లొంగుబాటు పాలసీని అందిపుచ్చుకుని ప్రయోజనాలు పొందాలని పిలుపునిచ్చారు.

### చర్చలు అవసరం లేదు

'చర్యల అవసరం లేదు. కేవలం ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవడమే. ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని వారిని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్రం ప్రకటించిన హామీలన్నీ ఖచ్చితంగా అమలయ్యేలా చూస్తాం. అంతకంటే ఎక్కువగా కూడా వారికి సాయం చేసేందుకు ప్రయత్నిస్తాం' అని అమిత్‌షా నక్సల్‌కు సూచించారు.

### ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ, లేబొరేటరీకి శంకుస్థాపన

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ ఉదయం (ఆదివారం) ఆయన రాయ్‌పూర్‌లోని స్వామి వివేకానంద విమానాశ్రయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఇతర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమిత్ షా.. ఛత్తీస్‌గఢ్‌లోని నవ రాయ్‌పూర్‌లో నిర్మించతలపెట్టిన నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలకు శంకుస్థాపన చేశారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి దీనిని చారిత్రక దినంగా అభివర్ణించారు. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీకి పునాది వేయడంతో ఈ రోజు ఛత్తీస్‌గఢ్‌కు చారిత్రాత్మక రోజని సీఎం అన్నారు. దీంతోపాటు కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి హెూంమంత్రి అమిత్ షా సమక్షంలో శంకుస్థాపన జరిగిందని సీఎం చెప్పారు. ఇక, అమిత్ షా తన రెండు రోజుల పర్యటనలో భాగంగా భద్రతా సంబంధిత అంశాలపై నవ రాయ్‌పూర్‌లో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఛత్తీస్‌గఢ్‌తో పాటు, పొరుగు రాష్ట్రాల అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌తో సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్ ఇంకా ఒడిశా రాష్ట్రాల డీజీపీ/ఏడీజీపీ, సీనియర్ అధికారులతో అమిత్ షా నక్సలిజంపై సమీక్ష సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారు.

## ఇరాన్ నుంచి ఢిల్లీకి చేరిన

# మరో 311 మంది భారతీయులు



న్యూఢిల్లీ: ఇజ్రాయెల్‌తో యుద్ధం కొనసాగుతుండటంతో ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీ యుల తరలింపు ప్రక్రియ కొనసాగుతోంది. భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధులో భాగంగా 311 మంది భారతీయులతో మహాన్ ఎయిర్ ఫ్లైట్ (డబ్ల్యు50071ఏ) సురక్షితంగా ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారంనాడు చేరుకుంది. వీరిలో ఎక్కువమంది ఇరాన్‌లో చదువుకునేందుకు వెళ్లిన విద్యార్థులే ఉండగా, ఇందులోనూ 200 మంది వరకూ కశ్మీర్ విద్యార్థులు ఉన్నారు. ఇరాన్ అణుస్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా వైమానిక దాడులు జరిన నేపథ్యంలో ఆ దేశంలో ఉద్రిక్తతలు మరింత పెరిగిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది.

ఇరాన్‌లో చిక్కుకున్న తమ పిల్లల పరిస్థితి ఏవిధంగా ఉందో అని వేయికళ్లతో ఎదురు చూస్తున్న వారి తల్లిదండ్రులు 'ఆపరేషన్ సింధు' పేరుతో వారిని భారత ప్రభుత్వం సురక్షితం గా వెనక్కి తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేశారు. దీనిపై భారత ప్రభుత్వానికి జమ్మూ కశ్మీర్ స్టూడెంట్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది. ఇరాన్‌లో అత్యంత క్లిష్ట పరిస్థి తులు నెలకొన్న నేపథ్యంలో భారత్, ఇరాన్ అధికారులు చక్కటి సమన్వయంతో పనిచేయ డాన్ని అసోసియేషన్ ప్రశంసించింది. కాగా, ఇంతవరకూ ఇరాన్ నుంచి సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చిన భారతీయుల సంఖ్య 1428 మందికి చేరినట్టు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

## రాజా రఘువంశీ హత్య కేసులో

# కీలక పరిణామం

## సెక్యూరిటీ గార్డ్, ప్రాపర్టీ డీలర్ అరెస్టు



ఇండోర్: ఇండోర్ వ్యాపారి రాజా రఘువంశీ హత్య కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసు దర్యాప్తులో భాగంగా మేఘాలయ పోలీస్ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ అదివారంనాడు మరో ఇద్దరు వ్యక్తులను మధ్యప్రదేశ్‌లో అరెస్టు చేసింది. దీంతో ఈ హత్య కేసులో ఇంతవరకూ అరెస్టు చేసిన వారి సంఖ్య ఏడుకు చేరింది. సిలోమె జేమ్స్ అనే ప్రాపర్టీ డీలర్‌ను దేవాస్ జిల్లా భౌంరసా టోల్ గేట్ వద్ద సిట్ టీమ్ శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో అరెస్టు చేసినట్టు ఈస్ట్ ఖాసి హిల్స్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వివేక్ సిమ్ తెలిపారు. భోపాల్‌కు పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా సిమ్‌ను పట్టుకున్నట్టు తెలుస్తోంది. రఘువంశీ భార్య సోనమ్‌కు చెందిన కీలక సాక్ష్యమైన బ్యాగ్‌ను దాచిపెట్టడంలో సిమ్ కీలక పాత్ర వహించినట్టు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. ఇండోర్‌లోని హీరాబాగ్ కాలనీలోని ఫ్లాట్‌ను అతను లీజ్‌కు ఇచ్చాడు.

### సెక్యూరిటీ గార్డ్ అరెస్టు

కాగా, ఆదివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో సెక్యూరిటీ గార్డు బల్లా అహిర్వార్‌ను అతని స్వగ్రామంలో అరెస్టు చేశారు. సోనమ్ నివసించిన ప్రాంతంలో సెక్యూరిటీ గార్డ్‌గా అతను ఉన్నాడు. రాజా రఘువంశీ హత్యానంతరం నగలు, ఇతర వస్తువులను అతను స్టోర్ చేసినట్టు చెబుతున్నారు. జేమ్, అహిర్వార్‌లను ఇండోర్‌లోని కోర్టుకు హాజరుపరచారు. తదుపరి విచారణ కోసం వీరిని షిల్లాంగ్‌కు తీసుకెళ్లేందుకు ట్రాన్సిట్ రిమాండ్‌ను సిట్ అధికారులు కోరారు.

హనీమూన్ ట్రిప్ కోసం భార్య సోనమ్‌తో కలిసి మేఘాలయ వెళ్లిన రాజా రఘువంశీ మే 23న కనిపించకుండా పోయారు. అయితే జూన్ 2న అతని మృతదేహం హీస్ట్ ఖాసి హిల్స్ జిల్లాలోని ఒక జలపాతం సమీపంలో లోతైన ప్రదేశంలో కనిపించింది. దీంతో ఈ కేసు సంచలనమైంది. మృతుడి భార్య సోనమ్ ఈ హత్యకు కుట్ర పన్ని, తన ప్రియునితో కలిసి భర్తను చంపించినట్టు పోలీసులు గుర్తించారు. నలుగురు నిందితులను అరెస్టు చేయగా, ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో సోనమ్ పోలీసులకు లొంగిపోయింది. ఈ కేసులో మరింత లోతుగా సిట్ దర్యాప్తు చేస్తుండటంతో మరిన్ని అరెస్టులు చోటుచేసుకునే అవకాశం ఉంది.

## 19 రూట్లలో ఎయిర్ ఇండియా

# విమాన సర్వీసుల కుదింపు



న్యూఢిల్లీ: ఎయిర్ ఇండియా మరిన్ని సర్వీసులను తాత్కాలికంగా కుదిస్తున్నట్టు ఆదివారం ప్రకటించింది. మూడు రూట్లలో సర్వీసులను రద్దు చేస్తున్నామని, 19 దేశవాళీ రూట్లలో సర్వీసులను జూలై 15 వరకూ కుదిస్తున్నామని తెలిపింది. ఎయిర్‌లైన్స్ ఇంతకు ముందు రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన సర్వీసులకు అదనంగా తాజా కుదింపు వర్తించనుంది. జూన్ 21 నుంచి జూలై 15 వరకూ 38 అంతర్జాతీయ విమానాలను తగ్గిస్తున్నామని, మూడు ఓవర్సీస్ రూట్లలో ఆపరేషన్లను రద్దు చేస్తున్నామని ఇటీవల ఎయిర్ ఇండియా ప్రకటించింది. కాగా, తాజాగా ఎయిర్ ఇండియా సస్పెండ్ చేసిన, కుదించిన సర్వీసుల్లో... బెంగళూరు-సింగపూర్ (ఏఐ2392/2393) సర్వీసును సస్పెండ్ చేయగా, బెంగళూరు-ఛండీగఢ్ సర్వీసుల ఫ్రీక్వెన్సీని 14 వీక్లీ సర్వీసుల నుంచి 7 వీక్లీ సర్వీసులకు తగ్గించింది. ముంబై-బెంగళూరు సర్వీసుల ఫ్రీక్వెన్సీని 91 నుంచి 84కి, ఢిల్లీ-బెంగళూరు సర్వీసులను116 నుంచి 113కి కుదించింది. పునె-సింగపూర్ (ఏఐ2111/ 2110), ముంబై-బాగ్డోగ్రా (ఏఐ551/ 552) సర్వీసులను సస్పెండ్ చేశారు. ఎయిర్ ఇండియా నెట్‌వర్క్‌ను పటిష్టం చేయడం, విస్తృత ఆపరేషన్ స్టెబిలిటీ, చివరి నిమిషంలో ప్రయాణికులకు అసౌకర్యంగా కలగకుండా నివారించేందుకు విమాన సర్వీసులను కుదించినట్టు ఎయిర్ ఇండియా తెలిపింది. తాత్కాలికంగా సర్వీసులను తగ్గించినప్పటికీ నారో-బాడీ ఎయిర్ క్రాఫ్ట్‌ల ద్వారా 120 డొమెస్టిక్, స్వల్ప దూర అంతర్జాతీయ రూటల్లో ప్రతిరోజూ సుమారు 600 విమానాలను నడుపుతామని తెలిపింది. ఇరాన్‌పై అమెరికా దాడి నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు నెలకొన్నందున ఇరాన్, ఇరాక్, ఇజ్రాయెల్ గగనతలంపై తమ విమానాలను ఆపరేట్ చేయడం లేదని మరో ప్రకటనలో ఎయిర్ ఇండియా తెలిపింది.

## పద్మనాభ స్వామి ఆలయంలో వింత చోరీ

తిరువనంతపురంలోని పద్మనాభస్వామి ఆలయంలో వింత చోరీ జరిగింది. ఆలయంలో అసిస్టెంట్ స్టోర్ కీపర్‌గా పనిచేస్తున్న సునీల్‌కుమార్ అనే వ్యక్తి.. 25 లీటర్ల పాలను ఎత్తుకెళ్లాడు. తరచూ ఆలయంలో పాలు తక్కువ అవుతున్నాయనే ఆరోపణలు వస్తుండ డంతో అధికారులు అలెర్ట్ అయ్యారు. రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు సంబం ధిత ప్రదేశంలో నిఘాను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అసిస్టెంట్ స్టోర్ కీపర్‌గా పనిచేస్తున్న సునీల్‌కుమార్ రోజూ పాలను చోరీ చేస్తున్నట్లు తెలిసింది. దీంతో సదరు ఉద్యోగిని పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో బంగారం కనిపించకుండా పోయిన విషయం తెలిసిందే. ఆలయంలోని 13 పౌండ్ల బంగారు కడ్డీ గత నెలలో మాయమైంది. అయితే రెండు రోజుల తర్వాత ఆ కడ్డీని ఇసుకలో పూడ్చిపెట్టి ఉండడాన్ని గుర్తించారు. ఆలయంలోని స్ట్రాంగ్ రూమ్ వద్ద సీసీటీవీ కెమెరాలు లేకపోవడం వల్లే ఇలా జరిగిందని, దీని వెనుక ఆలయ సిబ్బంది హస్తం ఉండొచ్చని అప్పట్లో వార్తలు వచ్చాయి. తాజాగా, పాల దొంగతనం వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది.

# ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా మెరుపుదాడి

- బీ2 స్టెల్త్ బాంబర్లతో ఎటాక్..
- 1989లో తొలిసారి ఇవి ప్రయోగం
- శాంతి కుదరకపోతే మరిన్ని దాడులు: ట్రంప్
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ప్రశంసల వర్షం
- ఇరాన్ అధ్యక్షుడికి మోదీ ఫోన్.. శాంతికి పిలుపు



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా ప్రత్యక్ష దాడులతో రంగంలోకి దిగింది. ఇరాన్‌లోని మూడు అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్ అణు వ్యవ స్థను నాశనం చేయడానికి అమెరికా నేరుగా ఈ చర్యలకు దిగిన ట్లు వెల్లడించారు. ఇరాన్ ప్రతీకార బెదిరింపుల నేపథ్యంలో ఎటాక్ చేశామని వెల్లడించారు. ఇరాన్‌లోని లోతైన భూగర్భంలో దాగి ఉన్న అణు కేంద్రాలను నాశనం చేయడానికి బీ2 స్టెల్త్ బాంబర్లను ఉపయోగించింది. ఈ దాడులలో ఫోర్డో, నటాంజ్, ఎస్ఫాహాన్‌లో ఉన్న మూడు అణు కేంద్రాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇరాన్ అణు కార్యక్రమానికి కీలకమైన ఈ సౌకర్యాలు భూమి లోతుల్లో రక్షణలతో నిర్మించబడ్డాయి. ఈ కేంద్రాలపై బీ2 స్టెల్త్ బాంబర్లను ఉపయోగించారు. అమెరికా ఈ దాడుల ద్వారా ఇరాన్ అణు సామర్థ్యాన్ని గణ నీయంగా బలహీనపరిచే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో దీర్ఘకాలంగా ఉన్న శత్రుత్వంతో ఉన్న అమె రికా.. ఇజ్రాయెల్ విషయంలో ప్రస్తుతం వ్యూహాత్మకంగా వ్యవహ రిస్తోంది. ఇరాన్ అణు వ్యవస్థ గత కొన్నేళ్లుగా అంతర్జాతీయంగా ఆందోళనలను రేకెత్తిస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్ దీనిని మధ్య ప్రాచ్యంలో స్థిరత్వానికి ముప్పుగా భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దాడులకు దిగినట్లు తెలుస్తోంది.

### బీ 2 స్టెల్త్ బాంబర్ అంటే ఏంటి?



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా ప్రత్యక్ష దాడులతో రంగంలోకి దిగింది. ఇరాన్‌లోని మూడు అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. ఇరాన్‌లోని ఫోర్డో, నటాంజ్, ఎస్ఫాహాన్‌లో ఉన్న మూడు అణు కేంద్రాలపై బీ2 స్టెల్త్ బాంబర్లను ఉపయోగించామని ట్రంప్ అంటున్నారు. బీ 2 స్టెల్త్ బాంబర్ అమెరికా వైమానిక దళంలో ఒక ప్రత్యేకమైన ఆయు ధం. ఇది అమెరికా స్టెల్త్ టెక్నాలజీతో పనిచేస్తుంది. 1989లో తొలిసారి ఈ బాంబర్ ఉపయోగించారు. ఇప్పటికీ ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన విమానాల్లో ఇది ఒకటిగా ఉండటం విశేషం. శత్రువు రక్షణ వ్యవస్థలను చొచ్చుకెళ్లే సామర్థ్యం ఈ విమానానికి ఉందని, దీని తయారీ సంస్థ నార్త్‌రోప్ గ్రమ్మన్ చెబు తోంది. ఈ బాంబర్ రహస్యంగా దాడులు చేయగల దు. శత్రువు రాడార్‌లకు దొరకకుండా లక్ష్యాలను ధ్వంసం చేస్తుందని అంటున్నారు.

### దీనిని ఎందుకు ఉపయోగించారు?

బీ2 స్టెల్త్ బాంబర్లు గ్వామ్‌కు వెళ్తున్నాయనే వార్తలు వచ్చాయి. అప్పటి నుంచి ట్రంప్ ప్రభుత్వం ఫోర్డోలోని భూగర్భ యురేనియం సంవృద్ధి కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని 30,000 పౌండ్ల బరువున్న మాసివ్ ఆర్డినెన్స్ పెనెట్రేటర్ బాంబును ఉపయోగిస్తుందని ఊహాగానాలు వచ్చాయి. ఈ ఊహాగానాలకు ట్రంప్ ప్రకటనతో సమా ధానం దొరికింది. ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై దాడి చేసి, ఆ దేశ అణు కార్యక్రమాన్ని అడ్డుకు న్నట్లు ఆయన తెలిపారు. బీ2 బాంబర్ మాత్రమే మాసివ్ ఆర్డినెన్స్ పెనెట్రేటర్ బాంబును మోసుకెళ్లే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఒక్కో బాంబర్ రెండు ఇలాంటి బాంబులను తీసుకెళ్లగలదు. ఈ బాంబులు భూగర్భంలో ఉన్న లక్ష్యాలను కూడా ధ్వంసం చేయగలవు. అందుకే ఫోర్డో వంటి భూగర్భ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నప్పుడు బీ2 బాంబర్‌ను ఎంచుకున్నారు.

### శాంతి కుదరకపోతే మరిన్ని దాడులు: ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇరాన్‌లోని మూడు కీలక అణు కేంద్రాలు ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై అమెరికా సైన్యం సమన్వయంతో జరిపిన వైమానిక దాడులు జరిగిన కొన్ని గంటల తర్వాత ఈ ప్రసంగం జరిగింది. ఈ దాడులను అద్భుతమైన సైని క విజయమని చెప్పిన ట్రంప్, ఇరాన్ అణు సామర్థ్యాన్ని నాశనం చేయడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. మధ్య ప్రాచ్యంలో గొడవ లు సృష్టించే ఇరాన్ ఇప్పుడు శాంతి కోసం అడుగు వేయాలని సూచించారు. ఒకవేళ శాంతి కుదరకపోతే భవిష్యత్తులో మరిన్ని దాడులు జరుగుతాయని హెచ్చరించారు.



### ఇరాన్ అధ్యక్షుడికి మోదీ ఫోన్

మధ్యప్రాశ్చంలో దాడులు ఉద్రిక్తం కావడం, అమెరికా వైమా నిక దళం ఆదివారం తెల్లవారుజామున ఇరాన్‌లోని మూడు అణు స్థావరాలపై భారీ దాడులు జరిపిన నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్‌లో మాట్లాడారు. తక్షణం ఉద్రిక్తతలను తగ్గించేందుకు చర్చలు, దౌత్య మార్గాల ద్వారా ముందుకు వెళ్లాలని సలహా ఇచ్చారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడిం చారు.

### సాహసోపేతం: నెతన్యాహూ ప్రశంసలు



ఇరాన్‌పై అమెరికా బాంబు దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తొలిసారిగా స్పందించారు. అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. అమెరికా దాడులు విజయవంతమయ్యాయని, ఇది చాలా సాహ సోపేతమైన చర్య అని కితాబునిచ్చారు. ఇది చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. ట్రంప్ మరో చరిత్ర సృష్టిం చారని, శాంతి సౌభాగ్యాలతో కూడిన భవిష్యత్తు వైపు మధ్య ప్రాచ్యం ప్రయాణిస్తుందని అన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ ఇరు దేశాల మధ్య ఉన్న పటిష్ఠ బంధానికి దేవుడి దీవెనలు ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.

### అమెరికాకు శాశ్వత గాయం ఖాయం
### ఇరాన్ విదేశాంగ మంత్రి హెచ్చరిక

తమ దేశంలోని అణుస్థావరాలపై అమెరికా చేసిన దాడు లను ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి తీవ్రం గా ఖండించారు. ఇక అగ్రరాజ్యానికి శాశ్వత గాయం ఖాయ మైందని వ్యాఖ్యానించారు. ఆ దేశం తన చర్యలతో అంతర్జాతీ య చట్టాలను, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని ఉల్లం ఘించిందని పేర్కొన్నారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లో శాశ్వత సభ్యదేశమైన అమెరికా.. తన నేరపూరిత ప్రవర్తనతో తాము శాంతి యుతంగా ఏర్పాటు చేసుకుంటున్న అణుకేం ద్రాలపై దాడులకు పాల్పడిందని మండిపడ్డారు. ఈ చర్యలతో అమెరికా శాశ్వత పరిణామాలను అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు స్పందించాలని కోరారు. యూఎన్ చార్టర్ ప్రకారం.. ఆత్మరక్షణ హక్కును విని యోగించుకుంటూ ఇరాన్ తన సార్వభౌమత్వాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. టెల్ అవీవ్‌పై టెహ్రాన్ భారీ స్థాయిలో ప్రతిదాడులకు సిద్ధమవుతోందని పేర్కొన్నారు. కాగా ఇరాన్ మీడియా సంస్థ కూడా ఆమెరికా దాడులపై తీవ్రంగా స్పందించింది. అమెరికా తమపై దాడులు చేసినందుక తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించింది. పశ్చిమాసియాలోని అమెరికా స్థావ రాలు, పౌరులే లక్ష్యంగా దాడులు చేస్తామని పేర్కొంది.



### అమెరికా దాడిని ఖండించిన పాక్



రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రువులు లేరని ఓ నానుడి ఉంది. అమెరికా, పాకిస్తాన్‌లను చూస్తే అది నిజమే అనిపిస్తుంది. నిన్నటి వరకు ఈ రెండు దేశాలు దోస్త్ మేరా దోస్త్ అన్నట్లు ఉన్నాయి. ట్రంప్‌కు నోబెల్ బహుమతి ఇవ్వాలని పాక్ కోరింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై అమెరికా దాడి చేయడాన్ని పాక్ తీవ్రంగా ఖండించింది. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మా ట్లాడుతూ ఇరాన్‌కు వ్యతిరేకంగా చోటుచేసుకుంటు న్న పరిణా మాలు కలిచివేస్తున్నాయి. యూఎన్ ఛార్టర్ ప్రకారం.. ఇరాన్ తనను తాను డిఫెండ్ చేసుకునే హక్కు ఉంది' అని పేర్కొన్నారు. కాగా ఇరాన్, పాకిస్తాన్‌లు 900 కిలోమీటర్ల మేర సరిహద్దును పంచుకుంటు న్నాయి. ఇరాన్ నష్టపోతే ఆ ప్రభావం పాకిస్తాన్ మీద కూడా పడుతుంది. ఇరాన్ న్యూక్లియర్ బాంబు తయారు చేయటం ఇజ్రాయెల్‌కు గానీ, అమెరికాకు గానీ ఏ మాత్రం ఇష్టంలేదు. ఇరాన్ న్యూక్లియర్ బాంబులు తయారు చేసుకుం టే.. తమకు తీవ్ర నష్టం కలుగుతుందని ఇజ్రాయెల్ భావిస్తోంది. అందుకే 9 రోజుల క్రితం ఇరాన్ న్యూక్లియర్ సైట్లపై దాడులు చేసింది. అప్పటినుంచి యుద్ధం మొదలైంది. అమెరికా గతంలో ఇజ్రాయెల్‌కు సపోర్టుగా మాట్లాడింది. ఇప్పుడు నేరుగా రంగం లోకి దిగింది. ఇరాన్ న్యూక్లియర్ సైట్లపై దాడులు చేసింది.

# ఇజ్రాయెల్‌పై మిస్సైళ్లతో విరుచుకుపడిన ఇరాన్




ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాలను టార్గెట్‌గా చేసుకుని మిస్సైళ్లతో విరుచుకుపడుతోంది ఇరాన్. తమ అణుకేంద్రాల మీద అమెరికా దాడులు చేసిన కొన్ని గంటలకు ఇరాన్ కౌంటర్ అటాక్స్ మొదలుపెట్టింది. అయితే వీటిని అంతే సమర్థంగా అడ్డుకుంది ఇజ్రాయెల్. అంతేగాక ఇరాన్ డెజ్‌ఫుల్ ఎయిర్‌పోర్ట్ లోని రెండు ఎఫ్-5 జెట్స్‌ను కూల్చేసింది. ఈ యుద్ధ విమానాల ను కూల్చేస్తున్న దృశ్యాలను రిలీజ్ కూడా చేసింది. ఇంతకు ముందు ఎఫ్-14 టామ్‌కాట్స్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను పేల్చేసిన ఇజ్రాయెల్ మిలిటరీ.. ఇప్పుడు ఎఫ్-5 విమానాల పని పట్టింది.

ఆగని దాడులు..

ఇజ్రాయెల్ కూల్చేసిన ఎఫ్-5, ఎఫ్14 యుద్ధ విమానాలు చాలా పాతవి అని.. వీటిని ఇరాన్ అంతగా వాడటం లేదని తెలుస్తోంది. చాన్నాళ్లుగా ఇవి నిరుపయోగంగా ఉన్నాయని, విడిభాగాలు అందుబాటులో లేకపోవడంతో వీటిని పక్కనబెట్టా రని సమాచారం. ఇస్ఫహాన్స్ విమానాశ్రయంతో పాటు మరికొ న్ని ఎయిర్‌పోర్ట్‌ల మీద కూడా దాడులు చేశామని ఇజ్రాయెల్ పేర్కొంది. అయితే ఇరాన్ దీనిపై స్పందించలేదు. కాగా, ఇరాన్ ప్రతిదాడులకు దిగిన నేపథ్యంలో తమ దేశ ప్రజలకు హెచ్చరి కలు జారీ చేసింది ఇజ్రాయెల్ సర్కారు. వరుసగా మిసైల్స్ దూసుకొస్తున్నందున సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించింది. కాగా, ఇరాన్ 30 బాలిస్టిక్ మిసైల్స్‌తో ఇజ్రాయె ల్ మీదకు తెగబడింది. ఈ దాడుల్లో చాలా ప్రాంతాలు దెబ్బ తిన్నాయని.. దాదాపుగా 16 మంది పౌరులు గాయపడ్డారని సమాచారం. రెం డు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో తన గగనతలాన్ని మూసివేసింది ఇజ్రాయెల్. వరుసగా మిసైల్ అటాక్స్ జరుగుతుండటం తో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్న ట్లు అక్కడి రక్షణ వర్గాలు వెల్లడించాయి.

# ఇంగ్లండ్ 465 ఆలౌట్

- 99 పరుగులతో సెంచరీ చేజార్చుకున్న బ్రూక్
- ఐదు వికెట్లతో బుమ్రా అరుదైన రికార్డ్
- రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 90/2
- మూడోరోజు వర్షంతో ముందే ముగిసిన ఆట



లీడ్స్: ఇంగ్లాండ్ – భారత్ జట్ల మధ్య తొలి టెస్టు మూడో రోజు ఆట ముగిసింది. వర్షం కారణంగా అంపైర్లు ఆటను కాస్త ముందుగానే నిలిపేశారు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్ భారత్ 2 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (47 బ్యాటింగ్ (75 బంతుల్లో 7 ఫోర్లు), శుభ్మన్ గిల్ (6 బ్యాటింగ్ (10 బంతుల్లో 1 ఫోర్) క్రీజులో ఉన్నారు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4) తొందరగానే నిష్క్రమించాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన ఆరంగేట్ర ఆటగాడు సాయి సుదర్శన్ (30బీ 48 బంతుల్లో 4 ఫోర్లు) ఈ సారి ఫర్వాలేదనిపించాడు. ప్రస్తుతం భారత్ 96 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. టీమ్ ఇండియా తొలి ఇన్నింగ్స్ 471 పరుగులు చేయగా.. ఇంగ్లాండ్ 465 పరుగులు చేసింది.

**బ్రూక్ సెంచరీ మిస్..**

తొలి ఇన్నింగ్స్ 209/3 ఓవర్నైట్ స్కోర్ మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్.. భారత్ స్కోరుకు 6 పరుగుల దూరంలో నిలిచింది. రెండో రోజు సెంచరీ హీరో ఓలీ పోప్ 106 (137 బంతుల్లో 14 ఫోర్లు) ఆట మొదలైన కాసేపటికే పెవిలియన్ చేరాడు. హ్యారీ బ్రూక్ 99 (112 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఒక్క పరుగుతో సెంచరీ మిస్ చేసుకున్నాడు. శతకం ముంగిట ప్రసిద్ధ బౌలింగ్ లో భారీ షాట్ ఆడి డీప్ బ్యాక్ వర్డ్ స్క్వేర్ లెగ్‌లో శార్దూల్ ఠాకూర్కు చిక్కాడు. జేమీ స్మిత్ 40 (52 బంతుల్లో 3 ఫోర్లు), క్రిస్ వోక్స్ 38 (55 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. బెన్ స్టోక్స్ (20), బ్రెడన్ కార్స్ (22), జోష్ టంగ్ (11) పరుగులు చేశారు. భారత బౌలర్లలో బుమ్రా (5/83), ప్రసిద్ధ కృష్ణ 3, సిరాజ్ 2 వికెట్లు పడగొట్టారు.

**చరిత్ర సృష్టించిన బుమ్రా..**

అంతకుముందు టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. 5 వికెట్లతో ఆతిథ్య జట్టు నడ్డి విరిచాడు. జాక్ క్రేలే, జో రూట్, బెన్ డకెట్‌తో పాటు క్రిస్ వోక్స్, జోష్ టంగ్‌ను వెనక్కి పంపించాడు బుమ్రా. టంగ్‌ను ఔట్ చేసి ఫైవ్ వికెట్ హాల్‌ను పూర్తి చేసుకున్నాడు. తద్వారా విదేశీ గడ్డపై టెస్టుల్లో అత్యధిక సార్లు 5 వికెట్లు పడగొట్టిన రెండో భారత బౌలర్‌గా అతడు క్రేజీ రికార్డు నెలకొల్పాడు. దీంతో పాటు సేనా దేశాల్లో అత్యధిక వికెట్లు తీసిన ఆసియా బౌలర్‌గా ఆల్‌టైమ్ రికార్డ్ క్రియేట్ చేశాడు బుమ్రా.


**వాటే బౌలర్..**

జోష్ టంగ్ వికెట్‌తో సేనా (సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో 150 వికెట్లు పూర్తి చేసుకున్నాడు బుమ్రా. తద్వారా ఈ మార్క్‌ను అందుకున్న తొలి ఆసియా బౌలర్‌గా అతడు చరిత్ర సృష్టించాడు. మొత్తానికి ఒక్క స్పెల్‌తో పలు రికార్డులకు పాతర వేశాడు భారత స్పీడ్‌స్టర్. దీంతో అందరూ అతడ్ని అభినందిస్తున్నారు. వాటే బౌలర్.. ఇలాంటోడు జట్టులో ఉండటం టీమిండియా చేసుకున్న అదృష్టం అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. కాగా, లీడ్స్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులకు ఆలౌట్ అయింది ఇంగ్లండ్. బుమ్రాతో పాటు పేసర్లు ప్రసిద్ధ్ కృష్ణ (3/128), మహ్మద్ సిరాజ్ (2/122) రాణించారు. భారీగా పరుగులు ఇచ్చుకున్నా వికెట్లు తీయడంలో సక్సెస్ అయ్యారు. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ షురూ చేసిన భారత్.. ప్రస్తుతం రెండు వికెట్ల నష్టానికి 90 పరుగులతో ఉంది. కనీసం 300 పరుగుల టార్గెట్ సెట్ చేయాలి లేకపోతే ఆతిథ్య జట్టును టీమిండియా ఆపడం కష్టంగానే కనిపిస్తోంది.










# ధోని సరసన పంత్.. ఎన్నో రికార్డులు!

టీమిండియా వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ రిషబ్ పంత్ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న లీడ్స్ టెస్ట్‌లో అతడు చాలా రికార్డులను తిరగరాశాడు. బ్యాటింగ్‌లో అద్భుతమైన సెంచరీతో పలు పాత రికార్డులకు అతడు పాతర వేశాడు. ఇప్పుడు వికెట్ కీపింగ్‌లో అతడు అదరగొడుతున్నాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ సమయంలో సెంచరీ హీరో ఓలీ పోప్ (106) ఇచ్చిన క్యాచ్‌ను వికెట్ల వెనుక చక్కగా ఒడిసి పట్టుకున్నాడు. ఇది టెస్టుల్లో పంత్‌కు 150వ క్యాచ్ కావడం విశేషం. తద్వారా లెజెండ్ మహేంద్ర సింగ్ ధోని సరసన చోటు దక్కించున్నాడు రిషబ్.

**దిగ్గజాల సరసన..**

టెస్టుల్లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న భారత వికెట్ కీపర్‌గా ఎంఎస్ ధోని (256 క్యాచులు) అగ్రస్థానంలో ఉన్నాడు. అతడి తర్వాతి స్థానంలో వెటరన్ కీపర్ సయ్యద్ కిర్మాణీ (160 క్యాచులు) ఉన్నాడు. మూడో స్థానంలో పంత్ (150 క్యాచులు) నిలిచాడు. 150 లేదా అంతకంటే ఎక్కువ క్యాచులు అందుకున్న టీమిండియా వికెట్ కీపర్లలో ధోని, కిర్మాణీ సరసన రిషబ్ చోటు దక్కించుకున్నాడు. పంత్ తర్వాతి స్థానాల్లో కిరణ్ మోరే (110 క్యాచులు), నయన్ మోంగియా (99 క్యాచులు) ఉన్నారు. ఇదే ఫామ్‌ను వచ్చే కొన్నేళ్ల పాటు కొనసాగిస్తే అత్యధిక క్యాచుల విషయంలో మాహీని ధోని మించిపోయినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.

**పాత రికార్డులకు పాతర..**

లీడ్స్ టెస్టులో పలు పాత రికార్డులను చెరిపేశాడు పంత్. హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ (56 సిక్సులు)ను రిషబ్ (58 సిక్సులు) దాటేశాడు. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌లో అత్యధిక సిక్సులు బాదిన భారత బ్యాటర్ల జాబితాలో రోహిత్‌ను దాటేశాడు పంత్. అంతేగాక డబ్ల్యూటీసీ ఓవరాల్ సిక్సుల విషయంలో రెండో స్థానంలో నిలిచాడు. ఈ లిస్ట్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ 83 సిక్సులతో టాప్‌లో కొనసాగుతున్నాడు. అతడి తర్వాతి స్థానంలో పంత్ (58 సిక్సులు) నిలిచాడు. ఈ మ్యాచ్‌లో పంత్ మరో అరుదైన ఘనత కూడా అందుకున్నాడు. సేనా దేశాలుగా పిలిచే సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో అత్యధిక పరుగులు చేసిన ఆసియా వికెట్ కీపర్–బ్యాటర్‌గా టీమిండియా వైస్ కెప్టెన్ నిలిచాడు. సేనా దేశాల్లో 27 మ్యాచుల్లో 1731 పరుగులు చేశాడు పంత్. భారత దిగ్గజం ధోని (32 మ్యాచుల్లో 1731 పరుగులు)ను అతడు అధిగమించాడు. ఇంకా ఎన్ని రికార్డులు సృష్టిస్తాడో వేచిచూడాలి.